AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 248 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 20-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




‘లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధం.. ఎక్కడికి రమ్మన్నా వస్తా’



బంగాళాఖాతంలో అల్పపీడనం.. తెలంగాణలో మళ్లీ వానలు..!

## కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంది



- కూటమి ప్రభుత్వం 16 నెలలు తర్వాత ఉద్యోగులతో హడావుడిగా చర్చలు జరిపి ఒకే ఒక్క డీఏ మాత్రమే ప్రకటించడంపై వైఎస్సార్‌సీపీ మండిపడింది.
- ఇది కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందంటూ విమర్శించింది మిగతా 2లో

## ఆర్థిక వెసులుబాటు వస్తే
# పీఆర్సీ కూడా ఇస్తాం

ఉద్యోగ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం

ఆర్థిక పరిస్థితి కుదుటపడ్డాక పీఆర్సీ ఇస్తామని స్పష్టం

సుప్రీంకోర్టు తీర్పును అధ్యయనం చేశాకే సీపీఎస్‌పై తుది నిర్ణయం

గత ప్రభుత్వ వైఫల్యాల వల్లే ఆర్థిక ఇబ్బందులు

రాష్ట్ర పునర్నిర్మాణంలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని పిలుపు

దీపావళికి శుభవార్త చెప్పాలనే ఉద్దేశంతోనే ఈ భేటీ అని వ్యాఖ్య

మంత్రులు స్పందిస్తున్నారు కదా అని నేతలు మౌనంగా ఉంటే ఎలా?: సీఎం చంద్రబాబు

జగన్ కుట్రలను తిప్పికొట్టాలని పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు

ప్రభుత్వంపై జరుగుతున్న విష ప్రచారాన్ని అడ్డుకోవాలని సూచన

మంత్రులతో పాటు పార్టీ నేతలు కూడా స్పందించాలని స్పష్టం

జోగి రమేశ్ పై చట్టం తనపని తాను చేసుకుపోతుందన్న సీఎం

విశాఖకు గూగుల్ రావడంపై చంద్రబాబుకు నేతల అభినందనలు

“రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉంది, గూడుపురాణీలకు తావులేదు. గత పాలకులు చేసిన అప్పులు, అనుత్పాదక వ్యయం రాష్ట్రాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి.

ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టేందుకు ఉద్యోగులు ప్రభుత్వంతో కలిసి రావాలి.

“రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉంది, గూడుపు రాణీలకు తావులేదు. గత పాలకులు చేసిన అప్పులు, అనుత్పాదక మిగతా 2లో



## కల్తీ మద్యంపై పారదర్శక విచారణ




- నిందితులు ఏ పార్టీ వారైనా కఠిన చర్యలకు సిద్ధం
- మద్యం కుంభకోణాలపై వైసీపీ అసత్య ప్రచారాలు
- రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారు: మంత్రి పార్థసారథి
- కల్తీ మద్యం, మద్యం కుంభకోణంపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విచారణ పారదర్శకంగా జరుగుతోందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మిగతా 2లో

# 25 వేల మరణాలను అడ్డుకున్నా’



కరేబియన్‌లో అమెరికా జరిపిన సైనిక దాడిలో ఒక భారీ మాదకద్రవ్యాల జలాంతర్గామి ధ్వంసమైందని, ఈ దాడిలో ఇద్దరు నార్కో ఉగ్రవాదులను హతం చేశామని, మరో ఇద్దరిని సజీవంగా పట్టుకున్నామని తెలిపారు.

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు సంచలన ప్రకటన చేశారు. ఇటీవల కరేబియన్‌లో అమెరికా జరిపిన సైనిక దాడిలో ఒక మిగతా 2లో

# ‘ఆధార్’ నమూనాతో ‘బ్రిట్ కార్డ్’



ఇటీవలే భారత్‌లోని ముంబైలో పర్యటించిన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఇక్కడి ఆధార్ డిజిటల్ బయోమెట్రిక్ ఐడీ వ్యవస్థను భారీ విజయంగా అభివర్ణించారు

లండన్: ఇటీవలే భారత్‌లోని ముంబైలో పర్యటించిన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఇక్కడి ఆధార్ డిజిటల్ బయోమెట్రిక్ ఐడీ వ్యవస్థను భారీ విజయంగా అభివర్ణించారు. యూకే రూపొందిస్తున్న ప్రణాళికాబద్ధ డిజిటల్ గుర్తింపు కార్యక్రమం ‘బ్రిట్ కార్డ్’కు మిగతా 2లో

## మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి

మావోయిస్టులకు మద్దతిస్తారా?
కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
దేశంలో మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలను హెచ్చరించారు.
దేశ భద్రతకు ముప్పుగా పరిగణించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు..



కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలను హెచ్చరించారు. దేశ భద్రతకు ముప్పుగా పరిగణించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు.. అంతర్గత భద్రత విషయంలో రాలే లేదు అంటూ వ్యాఖ్యలు చేశారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ ట్విట్టర్ వేదికగా..‘రాజకీయ రంగ స్థలంలో ప్రజాస్వామ్యం గురించి వల్లె వేస్తూ.. మావోయిస్టులకు మద్దతిస్తున్న నేతలారా.. ఇదే మా హెచ్చరిక. సాయుధ వర్గాలతో సంబంధాలను తెంచుకోండి. లేనిపక్షంలో మీ గుట్టు బయటపడుతుంది. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో,’ మిగతా 2లో

గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాల అందజేత

శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్య

తల్లిదండ్రులను పట్టించుకోకపోతే 15 శాతం వరకు కోత విధిస్తామని వెల్లడి

తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అన్న ముఖ్యమంత్రి

రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ నేతలు పైశాచికానందంలో మునిగితేలుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు.

కలుషి తాహారం, రోడ్డు ప్రమాదాలు, ఇతర ఘటనలు జరిగిన వెంటనే అక్కడ వాలిపోయి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

అలాంటి ఘటనలు జరగకుండా అధికారయంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు నిరుద్యోగుల గురించి ఆలోచించలేదని సీఎం విమర్శించారు.

‘వాళ్ల (గత పాలకులు) కుటుంబంలో ఖాళీగా ఉన్నవారికి ఉద్యోగాలు (పదవులు) ఇచ్చారు.

రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న వాళ్లను నిలువునా ముంచారు.

## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ఉద్యోగుల వేతనంలో కోత విధించి,
# వారి ఖాతాలో వేస్తాం

ఉద్యోగులే మా వ్యవస్థ

‘కొలువుల పండుగ’లో సీఎం రేవంత్

కలుషితాహారం, రోడ్డు ప్రమాదాలపై విపక్షాలది రాద్ధాంతం..

ప్రజల చావు కోరుకుని రాజకీయాలు

యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



కరీంనగర్ ఎంపీగా ఓడిన వ్యక్తికి రెండు నెలల్లో, నిజామాబాద్ ఎంపీగా ఓడిన బిడ్డకు రోజుల వ్యవధిలోనే కొలువులు ఇచ్చారు. కానీ, రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న వాళ్లను నిలువునా ముంచారు. మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉద్యోగాల భర్తీని వేగవంతం చేశాం.

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీ నేతలు పైశాచికానందంలో మునిగితేలుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కలుషి తాహారం, రోడ్డు ప్రమాదాలు, ఇతర ఘటనలు ని జరిగిన వెంటనే అక్కడ వాలిపోయి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అలాంటి ఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం మిగతా 2లో

## దొంగలు, నక్సలైట్ల తరహాలో అర్ధరాత్రి అరెస్టు చేస్తారా?



- బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన బీసీ బంద్ నేపథ్యంలో తొమ్మిది మంది బీసీ సంఘాల నేతలను పోలీసులు అరెస్ట్ చేయడంపై బీసీ జేఏసీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.
- దొంగలు, నక్సలైట్లను అరెస్టు చేసినట్లుగా బీసీ నేతలను అర్ధరాత్రి అరెస్టు చేస్తారా అని మండిపడ్డారు.
- ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రులు అరెస్టు చేయడం సరికాదన్నారు.

బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన బీసీ బంద్ నేపథ్యంలో తొమ్మిది మంది మిగతా 2లో

## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం



- ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా
- ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందన్న అమిత్ షా
- కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో, ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారో తెలియదని ఎద్దేవా మిగతా 2లో

## ఈసారి ధాన్యం కొనుగోలు
# పండుగలా జరగాలి

రైతులకు ఎలాంటి కష్టం రాకూడదు

ధాన్యం సేకరణపై ప్రభుత్వ పక్కా ప్రణాళిక

గోనె సంచులు, రవాణా, లేబర్ సమస్యలు రాకుండా ముందస్తు ఏర్పాట్లు

దళారులను అరికట్టేందుకు పోలీసులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ



రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం మిగతా 2లో

## మచిలీపట్నం ప్రజలతో
# కొల్లు రవీంద్ర ఆటలాడుతున్నాడు

రోడ్డు విస్తరణపై పేపర్‌లో వచ్చే వరకూ ఎవరికీ తెలియదు.

మచిలీపట్నం ప్రజలతో కొల్లు రవీంద్ర ఆటలాడుతున్నారంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు.

కొల్లు రవీంద్ర స్వార్థం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. చిరు వ్యాపారులను రోడ్డున పడేశారంటూ ధ్వజమెత్తారు.



మచిలీపట్నం ప్రజలతో కొల్లు రవీంద్ర ఆటలాడుతున్నారంటూ వైఎస్సార్‌సీపీ నేత, మిగతా 2లో

## 25 వేల మరణాలను అడ్డుకున్నా'

భారీ మాదకద్రవ్యాల జలాంతర్గామి ధ్వంసమైందని, ఈ దాడిలో ఇద్దరు నార్కో ఉగ్రవాదులను హతం చేశామని, మరో ఇద్దరిని సజీవంగా పట్టుకున్నామని తెలిపారు. ఈ దాడికి సంబంధించిన వీడియోను కూడా ఆయన షేర్ చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేసిన ఒక ప్రకటనలో.. 'ఆ జలాంతర్గామిలో అధికంగా ఫెంటానిల్ తదితర మాదకద్రవ్యాలు ఉన్నాయని, అది నార్కోట్రాఫికింగ్ ట్రాన్సిట్ రూట్ ద్వారా అమెరికా వైపు వస్తున్నదని, దానిని అడ్డగించడం ద్వారా 25 వేల అమెరికన్ల మరణాలను నిరోధించగలిగానని' ట్రంప్ పేర్కొన్నారు.తన సోషల్ మీడియా పోస్టులో ట్రంప్.. 'ఒక భారీ మాదకద్రవ్యాల జలాంతర్గామిని నాశనం చేయడమనేది నాకు లభించిన గొప్ప గౌరవం. ఓడలో అధికంగా ఫెంటానిల్ ఉందని యూఎస్ ఇంటెలిజెన్స్ నిర్ధారించింది. ఆ జలాంతర్గామిలో నలుగురు నార్కోటెర్రరిస్టులు ఉన్నారు. వారిలో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు.

## 'ఆధార్' నమూనాతో 'బ్రిట్ కార్డ్'

దీనిని ఒక నమూనాగా పరిగణిస్తున్నామన్నారు.ఆధార్ కార్డు ప్రజా సంక్షేమం, సేవలకు బయోమెట్రిక్ డేటాను ఉపయోగిస్తుండగా, యూకే పథకం మరోలా ఉపయుక్తం కానుంది. అక్రమ వలసలను అరికట్టే దిశగా యూకే 'బ్రిట్ కార్డ్'ను తీసుకురానుంది. అయితే దీనిపై యూకేలో ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తన రెండు రోజుల ముంబై పర్యటనలో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు, ఆధార్ రూపకల్పనలో సహకారం అందించిన నందన్ నీలేకనితో పాటు పలువురితో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా భారతదేశంలో అమలవుతున్న డిజిటల్ ఐడీ కార్యక్రమం అమలు, ప్రభావంపై చర్చించారు. 15 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఆధార్.. దేశంలోని ప్రజలందరికీ కీలకమైన గుర్తింపు కార్డుగా మారింది. బ్యాంకింగ్, సంక్షేమం తదితర సేవలకు ఆధారంగా మారింది. ఈ వ్యవస్థ భారత ఆర్థిక వ్యవస్థకు పరిపాలనా ఖర్చులను ఆదా చేయడంలో కీలకంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఆదార్‌లోని లోతుపాతులపై చర్చించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్.. బ్రిట్ కార్డు దీనికి భిన్నమైన డిజైన్‌తో ఉంటుందని, బయోమెట్రిక్ డేటాను సేకరించదని తెలిపారని 'ది గార్డియన్' పేర్కొంది.

## దొంగలు, నక్సలైట్ల తరహాలో అర్ధరాత్రి అరెస్టు చేస్తారా?

బీసీ సంఘాల నేతలను పోలీసులు అరెస్ట్ చేయడంపై బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.దొంగలు, నక్సలైట్లను అరెస్టు చేసినట్లుగా బీసీ నేతలను అర్ధరాత్రి అరెస్టు చేస్తారా అని మండిపడ్డారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రులు అరెస్టు చేయడం సరికాదన్నారు. ఇవాళ ఓ న్యూస్ చానల్ తో మాట్లాడిన ఆర్.కృష్ణయ్య.. నిన్నటి బంద్ సందర్భంగా చిన్న చిన్న సంఘటనలు జరిగాయని వీటిని ఆసరగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఉద్యమాన్ని అణిచివేయాలని కుట్ర చేస్తోందని ధ్వజమెత్తారు. పెద్ద ఎత్తున బంద్ జరిగిందని కానీ పోలీసులు ఉద్దేశపూర్వకంగానే బీసీ నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేశారన్నారు. ముఖ్యమంత్రి జోక్యంతోనే ఈ అరెస్టులు జరిగాయని చెబుతున్నారని దీనిపై లోతుగా తెలుసుకుంటామన్నారు. చిన్న విషయాలకు కేసులు పెడితే బీసీ వ్యతిరేకత మూటకట్టుకోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రిని హెచ్చరించారు.

## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం

ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడుకుందామని కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ, బీహార్‌లో ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందని, వారి కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో, ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారో వారికే తెలియదని ఎద్దేవా చేశారు.మోదీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి బీహార్‌లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కిడ్నాప్‌లు, కుల ఘర్షణలకు తెరపడిందని అమిత్ షా అన్నారు.

## కల్తీ మద్యంపై పారదర్శక విచారణ

కల్తీ మద్యం, మద్యం కుంభకోణంపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విచారణ పారదర్శకంగా జరుగుతోందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నిందితులు ఏ పార్టీ వారైనా సరే కఠిన చర్యలు తీసుకొనేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. మద్యం కుంభకోణంతో ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేయడంతో పాటు, కల్తీ మద్యంతో వారి ఆరోగ్యాన్ని వైసీపీ నాయకులు పాడు చేశారని విమర్శించారు. ఈ కుంభకోణాల నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకు వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు కృషితో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీ వైపు చూస్తున్నాయని చెప్పారు. తమ హయాంలో ప్రజలకు ఎలాంటి మేలు చేయని వైసీపీ నాయకులు దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారని ఆరోపించారు. ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా వారి వైఖరిలో మార్పులేదన్నారు.

## మంత్రి కుమార్తె ఏకంగా సీఎంపైనే ఆరోపణలు చేస్తే వివరణ ఎందుకు ఇవ్వలేదు?

వివరణ ఇవ్వాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డికి ఉందన్నారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడే ఈ సెటిల్‌మెంట్‌లో కూర్చున్నాడంటే కచ్చితంగా రేవంత్ రెడ్డికి ఇందులో హస్తం ఉంటుందని చెప్పారు. ఏ సిమెంట్ కంపెనీ డైరెక్టర్‌ను బెదిరించారో అతని స్టేట్మెంట్ పోలీసులు తీసుకున్నారా, ఒక వేళ తీసుకుంటే అది ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. నిందితుడు మంత్రి కొండా సురేఖ ఇంట్లో ఎందుకు ఉన్నాడని, అతని ఎందుకు ఆశ్రయం ఇవ్వడం సరైనదేనా అని ప్రశ్నించారు.

## కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంది

పెన్షనర్ల సంఘ నాయకులతో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్, ముఖ్యమంత్రి సమావేశాలు జరిపి ఒక్క విడత డి ఏ మాత్రమే అనౌన్స్ చేయడం విడ్డూరంగా ఉందని వైఎస్సార్‌సీపీ ఎంప్లాయిస్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి ధ్వజమెత్తారు.కూటమి ప్రభుత్వం 16 నెలలు తర్వాత ఉద్యోగులతో హడావుడిగా చర్చలు జరిపి ఒకే ఒక్క డీఏ మాత్రమే ప్రకటించడంపై వైఎస్సార్‌సీపీ మండిపడింది. ఇది కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందంటూ విమర్శించింది. పెన్షనర్ల సంఘ నాయకులతో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్, ముఖ్యమంత్రి సమావేశాలు జరిపి ఒక్క విడత డి ఏ మాత్రమే అనౌన్స్ చేయడం విడ్డూరంగా ఉందని వైఎస్సార్‌సీపీ ఎంప్లాయిస్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి ధ్వజమెత్తారు. ముఖ్యంగా మధ్యంతర భృతిని ఇవ్వకపోవడం, 4 విడతలు డిఏ పెండింగ్ ఉంటే ఒకటి విడత మాత్రమే మంజూరు చేయడం, ఉద్యోగులకు ఇవ్వవలసిన బకాయిలు మాట ఎత్తక పోవడాన్ని ఉద్యోగవర్గం జీర్ణించుకోలేక పోతోంది దీపావళి పండుగకు ఇవి తప్పక ఇస్తారని ఎదురు చూశారు కానీ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు మరియు పెన్షనర్స్ కి దీపావళి కానుక ఒక్క డీ ఏతో తుష్ మనిపించారు' అని విమర్శించారు.

## 'లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధం.. ఎక్కడికి రమ్మన్నా వస్తా'

హైదరాబాద్: నకిలీ మద్యం, నకిలీ సారాలో చంద్రబాబు సర్కార్ మునిగిపోయిందని విమర్శించారు వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్. ఫేక్ ప్రభుత్వం,. ఫేక్ బాబు, ఫేక్ లోకేష్.. కట్టు కథలు, పచ్చి అబద్ధాలు ఇవే టీడీపీ ప్రభుత్వం చేస్తుందని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన జోగి రమేష్.. చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 'బాబు చేసిన కల్తీని వైఎస్సార్‌సీపీపై రుద్దే యత్నం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం కోసం చేసే ఐవిఆర్‌ఎస్ కాల్స్ ను నకిలీ మద్యం కోసం టీడీపీ వాడుతుంది. నకిలీ మద్యం ఎక్కడ తయారయింది... ఎక్కడకు సరఫరా అయిందో ఎందుకు ఎంక్వరీ చేయడం లేదు.డైవర్షన్ కోసం చంద్రబాబు ప్రభుత్వం మాపై విమర్శలు చేస్తుంది. అద్దెపల్లి జనార్ధన్‌కు రెడ్ కార్పెట్ వేసింది టీడీపీ ప్రభుత్వమే. అద్దెపల్లి జనార్ధన్, టీడీపీ కుమ్మక్కయ్యాయి. ఏ విచారణకైనా సిద్ధమని చెప్పినా ప్రభుత్వం నంచి స్పందనలేదు. జైలుకు పంపించి రాక్షసానందం పొందడం బాబుకు అలవాటు. దమ్మొంటే నాకు లై డిటెక్టర్ టెస్ట్ చేయండి. ప్రభుత్వం ఎక్కడికి రమ్మన్నా.. వస్తా. ఏపీలో మంచినీటి న్నకుళాయిల కన్నా.. బెల్ట్ షాపులే ఎక్కువ. నారా వారి సారా పాలనను డోర్ డెలివరీ చేస్తున్నారు' అని మండిపడ్డారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. తెలంగాణలో మళ్లీ వానలు..!

తెలంగాణలో రాగల మూడు నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. దక్షిణ అండమాన్ సముద్రాన్ని ఆనుకొని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. దాని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఇది 48 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.సోమ, మంగళవారాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది.

### తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ఉద్యోగుల

# వేతనంలో కోత విధించి, వారి ఖాతాలో వేస్తాం

అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికారులు, ఉద్యోగుల కృషి వల్లే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని అన్నారు. శనివారం శిల్పకలావేదికలో జరిగిన కొలువుల పండుగ కార్యక్రమానికి సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరై గ్రూప్-2 ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సీఎం కొత్తగా ఉద్యోగాలు పొందినవారిని ఉద్దేశించి మాట్లాడారు.

నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండాలి

అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు నిరుద్యోగుల గురించి ఆలోచించలేదని సీఎం విమర్శించారు. 'వాళ్ల (గత పాలకులు) కుటుంబంలో ఖాళీగా ఉన్నవారికి ఉద్యోగాలు (పదవులు) ఇచ్చారు. కరీంనగర్ ఎంపీగా ఓడిన వ్యక్తికి రెండు నెలల్లో, నిజామాబాద్ ఎంపీగా ఓడిన బిడ్డకు రోజుల వ్యవధిలోనే కొలువులు ఇచ్చారు. కానీ, రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న వాళ్లను నిలువునా ముంచారు. మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉద్యోగాల భర్తీని వేగవంతం చేశాం. ఏడాదిలోపే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. గ్రూప్స్ ఉద్యోగాలను కూడా అవరోహణ క్రమంలో భర్తీ చేస్తున్నాం. మొన్న గ్రూప్%-%1, ఈరోజు గ్రూప్%-%2, త్వరలో గ్రూప్%-%3.. ఇలా భర్తీ చేస్తున్నాం. ఉద్యోగాలు సాధించిన వారిని తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములను చేస్తున్నాం. నిరుద్యోగుల జీవితాల్లో చీకటి రోజులు పోయి వెలుగు నిండాలి. ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నేతలు కేసులు వేసి అక్రమ సంపాదనతో ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా వ్యవస్థతో మాపై బురద జల్లే ప్రయత్నం చేశారు. అలాంటి వ్యవస్థ మాకు లేదు.. మీరే మా వ్యవస్థ. ఈ రోజు నుంచి మీరు ఆఫీసర్లు. మీ బాధ్యతలను సమర్థంగా నిర్వహించి రైజింగ్ తెలంగాణ%-%2047 విజన్‌కు అనుగుణంగా పనిచేయాలి. అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా నిలపాలి. రక్తాన్ని చెమటగా మార్చి మిమ్మల్ని ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. వారిపట్ల నిర్లక్ష్యం వహిస్తే మీ నెలవారీ జీతం నుంచి 10 నుంచి 15 శాతం కోతపెట్టి ఒకటోతేదీన వారి ఖాతాల్లో జమచేస్తాం. గత పాలకులు దోపిడీ చేసిన సొమ్మును పంచుకోవడంలో లొల్లి జరుగుతోంది. ఆ విషయాన్ని వారి కుటుంబ సభ్యులే చెబుతున్నారు. రాష్ట్రంలో మళ్లీ సెంటిమెంట్‌ను రాజేసి అధికారంలోకి వచ్చేందుకు కుట్ర చేస్తున్నారు. అలాంటి వారిపట్ల అధికారులంతా జాగ్రత్తగ ఉండాలి. ప్రమాదాలు, ఫుడ్ పాయిజన్‌తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా జాగ్రత్తగా ఉండాలి'అని సీఎం సూచించారు.రాష్ట్రంలోని మానవ వనరులను వృధాగా ఉంచలేమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బడికన్నా వెళ్లాలి... లేదా ఉద్యోగమన్నా చేయాలి అని స్పష్టం చేశారు. ప్రతి పౌరుడు బడికి రావాలని, వచ్చిన ప్రతిబిడ్డ ఇంగ్లిష్ మీడియంలో చదువుకుని నైపుణ్యాలు పొందాలని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో ఒక యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మిస్తున్నామని చెప్పారు. ఒకే రోజు 783 మందికి గ్రూప్%-% 2 నియామక పత్రాలు అందించడం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, అద్దంకి దయాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనంలో 10 నుంచి 15 శాతం కోత విధించి ఆ మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతా జమ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే, ఉద్యోగుల జీతం వారి ఖాతాలో జమ అయిన వెంటనే, కొంత మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతాలో వేసేలా చట్టం తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు.శ్రీకాంతాచారి, వేణుగోపాల్ రెడ్డి, ఈషాన్ రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. వేలాదిమంది విద్యార్థులు విశ్వవిద్యాలయాల్లో ఉంటూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని చెప్పారు. కానీ నాటి రాజకీయ పార్టీల నాయకులు నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకుని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారని అన్నారు. నిరుద్యోగ సమస్యను పట్టించుకోలేదని ఆరోపించారు.గత పాలనలో వారి కుటుంబ సభ్యులు, బంధు వర్గాన్ని శ్రీమంతులుగా చేయడం కోసమే పదేళ్లు పరిపాలన సాగిందని అన్నారు. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం కూలేశ్వరం అయి ఉండేది కాదని అన్నారు. లక్ష కోట్ల రూపాయలతో కట్టిన ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదని అన్నారు. తన ఫామ్ హౌస్‌లో ఎకరా పంటపై రూ. 1 కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారని అన్నారు. ఎకరాకు కోటి ఆదాయం వచ్చే విద్యను, యువత, ప్రజలకు ఎందుకు నేర్పించలేదని ప్రశ్నించారు.

# ఆర్థిక వెసులుబాటు వస్తే పీఆర్సీ కూడా ఇస్తాం

వ్యయం రాష్ట్రాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టేందుకు ఉద్యోగులు ప్రభుత్వంతో కలిసి రావాలి. ఆర్థిక వెసులుబాటు రాగానే తప్పకుండా పీఆర్సీ ఇస్తాం, దీనికి కొంత సమయం పడుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగ సంఘాలను కోరారు. దీపావళి పండుగ సందర్భంగా ఉద్యోగులకు ఒక మంచి వార్త చెప్పాలనే ఉద్దేశంతోనే వారితో సమావేశమైనట్లు ఆయన తెలిపారు.అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఏపీఎన్జీవో, ఏపీ జేఏసీ అమరావతి, సచివాలయ ఉద్యోగ సంఘం సహా పలు ఉపాధ్యాయ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తి స్పష్టత ఇచ్చారు.రాష్ట్ర మొత్తం వ్యయంలో 91 శాతం, అంటే రూ.51,452 కోట్లు కేవలం ఉద్యోగుల జీతభత్యాలకే వెళ్తోందని సీఎం వివరించారు. "గత ఐదేళ్లలో పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ (38%), తమిళనాడు (42%), కర్ణాటక (39%) తమ వ్యయాన్ని తగ్గించుకుంటే, మన రాష్ట్రంలో మాత్రం భవిష్యత్ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు చేశారు. ఈ విధ్వంసాన్ని సరిదిద్దేందుకే ప్రజలు కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అఖండ విజయాన్ని అందించారు," అని చంద్రబాబు అన్నారు.ఉద్యోగుల ప్రధాన డిమాండ్ అయిన సీపీఎస్ రద్దు అంశంపై కూడా ఆయన స్పందించారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు తీర్పు ఉందని, దానిని పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాతే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే ఒక కేబినెట్ సబ్ కమిటీ ఉందని, ఎప్పటికప్పుడు సమస్యలను చర్చించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.రాష్ట్రానికి ఉద్యోగులే ప్రధాన రథచక్రాలని, వారు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని సీఎం పేర్కొన్నారు. "ప్రభుత్వం పాలసీలను తీసుకొస్తుంది, కానీ వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సింది ఉద్యోగులే. సంపద సృష్టిస్తేనే సంక్షేమం సాధ్యమవుతుంది. గూగుల్ వంటి దిగ్గజ సంస్థ విశాఖకు రావడం సుపరిపాలన వల్లే సాధ్యమైంది. అందరం కలిసి 'ప్రభుత్వం మనది' అనే భావనతో పనిచేసి, రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధిలో నంబర్ వన్‌గా నిలుపుదాం" అని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టీసీ, ఆప్కాస్ ఉద్యోగులను కూడా ప్రభుత్వ ఉద్యోగులుగానే చూస్తున్నామని, ఎవరినీ కించపరిచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ఉద్యోగులందరికీ ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని పార్టీ శ్రేణులన్నీ కలిసికట్టుగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పిలుపునిచ్చారు. మంత్రులు స్పందిస్తున్నారు కదా అని పార్టీ నేతలు మిన్నకుండిపోతే సరిపోదని, ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జగన్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించాలని చంద్రబాబు సూచించారు. "ప్రభుత్వంపై జరుగుతున్న కుట్రలను ఎదుర్కోవడంలో మంత్రులతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పనిచేయాలి. జగన్ చేస్తున్న అబద్ధాలను మీడియా ముఖంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది" అని ఆయన నేతలకు ఉద్బోధించారు.ఇదే సమావేశంలో మాజీ మంత్రి జోగి రమేశ్ పై నమోదైన మద్యం కుంభకోణం కేసు ప్రస్తావనకు వచ్చింది. ఆయనను ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదని కొందరు సీనియర్ నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, మద్యం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ కొనసాగుతోందని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టత ఇచ్చారు. దర్యాప్తులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదని ఆయన హామీ ఇచ్చినట్లు సమాచారం.

# మచిలీపట్నం ప్రజలతో కొల్లు రవీంద్ర ఆటలాడుతున్నాడు

మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. ఆయన మచిలీపట్నంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కొల్లు రవీంద్ర స్వార్థం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. చిరు వ్యాపారులను రోడ్డున పడేశారంటూ ధ్వజమెత్తారు."కొల్లు రవీంద్ర కాంప్లెక్స్ కోసం అన్యాయంగా స్థానికులకు నోటీసులు ఇస్తున్నారు. కొల్లు రవీంద్ర బలవంతంగా భూసే?కరణ చేస్తున్నారు. రోడ్డు విస్తరణ పేరుతో హడావుడిగా నోటిఫికేషన్ ఇచ్చేశారు. కొల్లు రవీంద్ర కట్టే నిర్మాణాలకు మున్సిపల్ ప్లాన్ లేదు. మున్సిపల్ ప్లాన్ లేకుండా నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు ఏమయ్యారు?. సామాన్యులు ఇల్లు కట్టుకుంటే మాత్రం అధికారులు ఆపేస్తున్నారు. ఎవరైనా ఇల్లు కట్టుకుంటే టీడీపీ నేతలు 50 వేలు వసూలు చేస్తున్నారు" అంటూ పేర్ని నాని ధ్వజమెత్తారు."13వ తేదీన మున్సిపల్ అధికారులతో ఒక నోటీస్ ఇప్పించారు. జూలైలోనే మున్సిపల్ అధికారులతో కొల్లు రవీంద్ర ఓ ప్లాన్‌ను రెడీ చేసేసుకున్నారు. బెల్లపుకొట్ల సందును నేను మొదటి సారి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే విస్తరణ చేశా. 2014లో మంత్రిగా ఉన్నప్పుడు రోడ్డు విస్తరణ చేయాలనే ఆలోచన రాలేదు. రోడ్డు విస్తరణపై పేపర్‌లో వచ్చే వరకూ ఎవరికీ తెలియదు. హడావిడిగా పేపర్ ప్రకటనపై మచిలీపట్నం ప్రజల్లో ఆందోళన మొదలైంది. 10 కోట్లతో మిల్లు, 20 కోట్లతో కమర్షియల్ కాంప్లెక్స్, 5 కోట్లతో గెస్ట్‌హౌస్ కడుతున్నాడుకొల్లు రవీంద్ర చేపట్టే ఒక్క నిర్మాణానికీ ప్లాన్లు లేవు. చిన్నచిన్న వారి పై ప్రతాపం చూపించే మున్సిపల్ కమిషనర్‌కు కొల్లు రవీంద్ర నిర్మాణాలు కనిపించలేదా?. ప్లాన్లు లేకుండా నిర్మాణాలు జరుగుతుంటే మచిలీపట్నం పట్టణ అభివృద్ధి సంస్థ(ముడా) కళ్లు మూసుకుందా?. కొల్లు రవీంద్ర అండ చూసుకుని మున్సిపల్ కమిషనర్ రెచ్చిపోతున్నాడు. సామాన్యులు ఇల్లు కట్టుకుంటుంటే మున్సిపల్ సిబ్బంది వాలిపోతున్నారు. స్థానిక టీడీపీ ఇంఛార్జ్‌లకు కమిషన్ ఇస్తేనే అనుమతులిస్తున్నారు. నువ్వు మీ ఇంఛార్జిలకు ఎంత కమిషన్ ఇచ్చావ్ కొల్లు రవీంద్ర?బడ్డీ కొట్లు కూలగొట్టించి నీఇంఛార్జ్‌లకు కమిషన్లు ఇప్పించి మళ్లీ అక్కడే షాపులు పెట్టించావ్. కొల్లు రవీంద్ర కడుతున్న కమర్షియల్ కాంప్లెక్స్‌కు కనీసం ప్లాన్ లేదు. తన కాంప్లెక్స్ ప్లాన్ కోసం రోడ్డును విస్తరణ చేయిస్తున్నాడు. చంద్రబాబు, లోకేష్ ఆశ్చర్యపోయే స్థాయిలో కొల్లు రవీంద్ర ఆస్తులు పోగేశాడు. ఎంతమంది కన్నీళ్లతో నువ్వు కమర్షియల్ కాంప్లెక్స్ కట్టుకుంటావ్. నీ స్వార్థం కోసం వ్యాపారుల ఉసురు పోసుకోకు. నేను ఊరు బాగు కోసం గతంలో రోడ్డు విస్తరణ చేయించా. ఈ రోజు ఎవరి బాగు కోసం మీరు ఈ రోడ్డు విస్తరణ చేయిస్తున్నావు. మచిలీపట్నం పట్టణ అభివృద్ధి సంస్థ (ముడా) ఛైర్మన్ పదవి ఇప్పిస్తానని రూ.5 కోట్లు తీసుకున్నావు. లోకేష్ దగ్గర పెండింగ్ ఉందని మరో కోటి 70 లక్షలు తీసుకున్నది నిజం కాదా?ఉచ్చనీచాలు ఆలోచించకుండా పాపాలు చేయడం దేనికి కొల్లు రవీంద్ర. నువ్వు, చంద్రబాబు కలిసి 650 ఎకరాల ముడా భూమి తవ్వింది నిజం కాదా?. నేను చెప్పింది నిజమో కాదో ముడా పదవికి రాజీనామా చేసిన బీజేపి నేతను అడగండి చెబుతాడు. బెజవాడలోనో.. హైదరాబాద్‌లోనో కట్టుకోవచ్చు కదా. మచిలీపట్నంలోనే నీ మల్టీ కాంప్లెక్స్ ఎందుకు కట్టడం?. తన కమర్షియల్ కాంప్లెక్స్ కోసం స్వార్థంతో రోడ్డు విస్తరణ చేస్తున్నారు.

## ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి

పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హోటల్ వివాంతలో నేడు మంత్రి నాదెండ్ల అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గోనె సంచులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గోనె సంచుల సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక విధివిధానాలు విడుదల చేస్తామని తెలిపారు.పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులకు మంత్రి నిర్దేశించారు. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. ఎఫ్ సీఐకి 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు.గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఫార్మర్ ఫ్రెండ్లీ విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు.రైతులు సులభంగా వాట్సాప్‌లో "%ు×%" అని సందేశం పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుంచి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు.ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ %డ% ఎండీ ఢిల్లీ రావు, వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలానీ, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్ సీఐ జీఎం విజయ్ కుమార్ యాదవ్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై డీఎంలు, డీఎస్ఓలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.బీసీ రిజర్వేషన్ల పెంపు పేరిట కాంగ్రెస్, బీజేపీ డ్రామాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లకు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ మద్దతు ఇస్తుంటే... మరి ఆపుతున్నదెవరు? అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

## మావోయిస్టులతో సంబంధాలు తెంచుకోండి

అమిత్ షా మార్గదర్శకత్వంలో కేంద్ర సంస్థలు మావోయిస్టు నిర్మూలనకే పరిమితం కావడం లేదు. అవినీతి, మాఫియా, ఉగ్రవాద సంబంధాల నెట్‌వర్క్‌ను సైతం వెలికి తీస్తున్నాయి.దేశ భద్రతకు ముప్పుగా పరిగణించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు. కరుణ లేకుండా కఠిన చర్యలు తీసుకోబోతున్నాయి. ఎంత పెద్ద వారైనా సరే అంతర్గత భద్రత విషయంలో రాజీ లేదు. మావోయిస్టుల వైపు నిలబడే వారెవరైనా సరే పడిపోక తప్పదు అంటూ వ్యాఖ్యలు చేశారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇదే సమయంలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ హిడ్మా కర్రెగుట్టల నుంచి తెలంగాణ వైపు వెళ్లినట్లు ఆయన అనుచరుడు పోలీసులకు తెలిపినట్లు వచ్చిన వార్త కథనాన్ని కూడా ఇవాళ బండి సంజయ్ పోస్టు చేయడం సంచలనంగా మారింది.ఇదిలా ఉండగా.. మావోయిస్టులతో తెలంగాణ ప్రాంతానికి చెందిన పలువురు రాజకీయ నాయకులకు సంబంధాలు ఉన్నాయని ఇటీవల సరెండర్ అయిన మావోయిస్టు అగ్రనేత మల్లోజుల తెలిపిన విషయం ఇపుడు సంచలనంగా మారింది. అసలు మావోయిస్టులతో సంబంధాలున్న నాయకులు ఎవరా? అని చర్చ మొదలైంది. ఒకవేళ ఈ పేర్లు బహిర్గతమైతే పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయం ఆసక్తికరంగా మారింది.మరోవైపు.. ఇటీవల లొంగిపోయిన మావోయిస్ట్ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి, మావోయిస్ట్ పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నాయని వెల్లడించారు. మావోయిస్టు గెరిల్లాలు ,కొంతమంది తెలంగాణ రాజకీయ నాయకుల మధ్య రహస్య కుమ్మక్కు జరిగిందని ఆయన వివరించినట్లు జాతీయ మీడియా తన కథనంలో పేర్కొంది. అలాగే హిడ్మా తెలంగాణ వైపు వచ్చారని ఆయన సన్నిహితులు పోలీసులకు వెల్లడించినట్లు మరో కథనం పేర్కొంది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో దుమారం లేపుతున్నాయి.పజాస్వామ్యం పేరుతో సాయుధ దళాల నెట్‌వర్క్ కు మద్దతు ఇస్తున్నవారు వెంటనే ఆ సంబంధాలు తెంచుకోవాలని అలాంటి వారు బహిర్గతం కాక తప్పదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు.ఒక మావోయిస్టు వర్గం తెలంగాణ రాజకీయ నేతలతో కుమ్మక్కు అయిందని ఇటీవల సరెండర్ అయిన మల్లోజుల తెలిపినట్లు ఓ జాతీయ దినపత్రికలో వచ్చిన కథనాన్ని, అలాగే మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ హిడ్మా కర్రెగుట్టల నుంచి తెలంగాణ వైపు వెళ్లాడని ఆయన అనుచరుడు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు ఉన్న వార్త కథనాన్ని ఇవాళ బండి సంజయ్ ఎక్స్ లో పోస్టు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ఏజెన్సీలు మావోయిస్టు కార్యకర్తల వద్దే ఆగిపోవని, ప్రధాని నరేంద్ర మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో కేంద్రం.. అవినీతి, నేరాలు, తీవ్రవాద సంబంధాలను కాపాడుతున్న వారిని వెంటాడుతుందన్నారు. అలాంటి వారి పట్ల ఎలాంటి కనికరం, ఉదాసీనత లేకుండా నిర్మూలిస్తుందన్నారు. మీరు ఎవరైనా ఎంతటి పెద్దవారని భావించినా అలాంటి నెట్ వర్క్ ల నుంచి పక్కకు తప్పుకోవాలని సూచించారు. తెలంగాణ రాజకీయ నాయకులు దీన్ని హెచ్చరికగా భావించాలంటూ ట్వీట్ చేశారు.కాగా, లొంగిపోయిన మావోయిస్ట్ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి, మావోయిస్ట్ పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నాయని, మావోయిస్టు గెరిల్లాలు మరియు కొంతమంది తెలంగాణ రాజకీయ నాయకుల మధ్య రహస్య కుమ్మక్కు జరిగిందని వివరించినట్లు జాతీయ మీడియా తన కథనంలో పేర్కొంటి.

అఖండ భూమి

సోమవారం 20-10-2025

## కెటిఆర్ కు వివాహ పత్రికను అందజేసిన గొంగిడి దంపతులు....

**ఆలేరు అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ద్వితీయ కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను ఆదివారం నాడు హైదరాబాదులోని నంది నగర్ లో గల బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు.....



## వెల్మకన్నె నుండి కమ్మగూడెం రోడ్డు నత్త నడక వలే సాగుతున్న వ్యవసాయ పనులు చేసుకునే కూలీలు..!!





**గట్టుప్పల్ అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** గట్టుప్పల్ మండలం వెల్మకన్య నుండి కమ్మ గూడెం రోడ్డు నత్త నడక వలె సాగుతున్న వ్యవసాయ పనులు చేసుకునే కూలీలు. చినుకు పడితే చాలు రోడ్డు అంతట బురదమయం. రోడ్డుకు ఇరువైపులా.కంపచెట్లతో మూసుకో పోవడం జరిగింది. వెలమ కన్య మాదిగ మాలలకు.. సుమారుగా 180 ఎకరాలు భూమి సాగు చేస్తున్నారు,కానీ ఆ దారి కూడా వెళ్లాలంటే.ప్రజలు చానా అవస్థలు పడవలసి వస్తుంది కావున,ఆ రోడ్డు మరమ్మతులు చేయించగలరని,వ్యవసాయ రైతులు గౌరవ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వారిని ప్రాదయ పడుతున్నారు...

## గీత కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల....







**రాజపేట అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలంలోని కాలువపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు కళ్లెం రామస్వామి శనివారం నాడు తన రోజువారి వృత్తిలో భాగంగా కళ్ళు సేకరణ కోసం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం నాడు రామస్వామి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం నుండి అందే ఎక్స్గ్రేషియాను త్వరితగతన అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడిగే పెంటయ్య, ఇంజ నరేష్, రామస్వామి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## మద్యం టెండర్ల దరఖాస్తులు పొడిగించిన ఎక్సైజ్ శాఖ

**హైదరాబాద్ అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** ఊహించిన స్థాయిలో మద్యం టెండర్ల దరఖాస్తులు రాకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం టెండర్ల గడువును పొడిగించారు. నిన్నటితో ముదియాల్సిన దరఖాస్తుల స్వీకరణ గడువును అక్టోబర్ 23 వరకు పొడిగించి, 27న లాటరీ తీయనున్నట్లు ప్రకటించారు. ఊహించిన స్థాయిలో దరఖాస్తులు రానందున చివరి నిమిషంలో గడువు తొలగిస్తూ ప్రకటించారు. గత ఏడాది 1.32 లక్షల దరఖాస్తులు రాగా ప్రస్తుతం కేవలం 87 వేల దరఖాస్తులు మాత్రమే వచ్చాయని చెప్పారు.....



## పేద ఖైదీల విడుదల కోసం ప్రభుత్వమే చొరవ తీసుకోవాలి....

సుప్రీంకోర్టు....



**న్యూఢిల్లీ అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** దేశంలో బెయిల్ ఖర్చులకోసం కూడా ఖర్చు చేయలేని పేద ఖైదీల కోసం ప్రభుత్వమే చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. దేశంలో జైలులో మగ్గుతున్న విచారణలో ఉన్న పేద ఖైదీలకు సుప్రీంకోర్టు శుభవార్త తెలిపింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన నిందితులు బెయిల్ మంజూరు అయినప్పటికీ డబ్బులు లేక, ఫైల్ బాండ్లు సమర్పించకపోవడంతో జైలోనే ఉండిపోతున్నారని చెప్పింది. ఏదైనా నేరం చేసి ఒక పేద వ్యక్తి అరెస్టు అయి, విచారణలో ఖైదీగా జైల్లో ఉండి దేనికోసం చూసి మొత్తం సహకరించి పరిస్థితులలో ఉంటే ప్రభుత్వమే జిల్లా న్యాయ సేవా సంస్థల ద్వారా ఆ మొత్తాన్ని చెల్లించాలని చెప్పింది. ఈ నిర్ణయంతో విచారణ ఖైదీలుగా జైలలో మగ్గుతున్న అనేకమందికి విముక్తి కలుగుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు....

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బీజేపీ గెలుపు కోసం ప్రతిఒక్క కార్యకర్త నిబద్ధతో పనిచేయాలి....

శేరిలింగంపల్లి కాంటెస్ట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్..








**రంగారెడ్డి ప్రతినిధి,అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ( కే. బి. రాజు) షేక్ పేట్ డివిజన్ లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల సమావేశంలో మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ ఇతర బీజేపీ నాయకులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ షేక్ పేట ఎన్నికల సమావేశంలో హాజరయ్యారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి కేటాయించిన 16 బూతులలో నిబద్ధతతో కష్టపడి పనిచేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కృషి చేయాలని పిలుపునిస్తూ ఆదివారం నిర్వహించిన షేక్ పేట్ డివిజన్ కార్యాలయంలో బూత్ స్థాయి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ తేదీ దగ్గరకు సమీపిస్తున్న వేళ అనుసరించవలసిన వ్యూహాలు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు నిర్వర్తించవలసిన విధివిధానాలను వివరించారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు

## హైదరాబాద్ విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నుండి డిగ్రీ పట్టా పొందిన కంకణాల రోహిణి

**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల్ రామన్నపేట గ్రామానికి చెందిన కంక్కుణాల రోహిణ తల్లిదండ్రులు చాలా ఆనందంగా ఉన్నారు కంకణాల అనురాధ రవి విజ్ఞాన్ సంస్థల సంస్థ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య చేతుల మీదుగా పట్టా తీసుకోవడం సంతోషంగా ఉంది: కంకణాల రోహిణి నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన కంకణాల అనురాధ రవి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె కంకణాల రోహిణి. చిన్న కుమార్తె కంకణాల రిషిక. (హైదరాబాదులోని నారాయణగూడ ప్రాంతంలో గల విట్టల్వాడి రెడ్డి ఉమెన్స్ కాలేజీలో బిఎస్సి లైఫ్ సైన్స్ డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది). తండ్రి కంకణాల రవి చాలా సంవత్సరాలు ప్రైవేటు టీచర్ గా పని చేశాడు. తదనంతరము ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం రామన్నపేటలో కొన్నేళ్లపాటు విధులు నిర్వహించాడు. తల్లి కంకణాల అనురాధ స్థానిక రామన్నపేట గ్రామంలోనే అనురాధ కిరాణం అండ్ జనరల్ స్టోర్స్ నిర్వహిస్తుంది. గల్ఫ్ దేశం వెళ్ళొచ్చిన కంకణాల రవి అర్ధాంగి నిర్వహిస్తున్న కిరాణా దుకాణంలోనే ఉంటూ సహకారాన్ని అందిస్తున్నాడు

**కంకణాల రోహిణి విద్యాభ్యాసం:** 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు స్థానిక రామన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివింది. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు భీంగల్ కృష్ణవేణి ఉన్నత పాఠశాల (2018-19)లో ఎస్సెస్సీ పూర్తి చేసింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ మేధా జూనియర్ కళాశాలలో ఇంటర్ లో ఎంపీసీ గ్రూప్ తీసుకొని 2019-21 విద్యా సంవత్సరంలో ఇంటర్లో ఉత్తీర్ణురాలైంది. తదనంతరము హైదరాబాద్ విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్స్ (%ఎమీఔ%) అనేది ఘట్కేసర్ హైదరాబాదులోని ఒక ప్రముఖ మహిళా ఇంజనీరింగ్ కళాశాల. ఇది జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీకి (%జీమీఖ౧%) అనుబంధంగా ఉంది. ఇది అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కోర్సులను అందిస్తుంది. విద్య మరియు ప్లేస్మెంట్ కార్యకలాపాలలో రాణిస్తోంది. ఈ కళాశాలలో కంకణాల రోహిణి బీటెక్ లో ప్రవేశం పొందింది. విజ్ఞాన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్స్ కళాశాల హైదరాబాద్ నుండి (2021-25) విద్యా సంవత్సరానికి గాను తేది:18-10-2025 శనివారం రాత్రి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన "గ్రాడ్యుయేషన్ డే" సెలబ్రేషన్స్ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. డాక్టర్ లావు రత్తయ్య ఏ విజ్ఞాన్ రత్తయ్యగా ప్రసిద్ధి చెందిన విజ్ఞాన్ సంస్థల సంస్థ చైర్మన్ చేతుల మీదుగా బీటెక్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్) డిగ్రీ పట్టాను కంకణాల రోహిణి స్వీకరించింది. ఈ సందర్భంగా కంకణాల రోహిణి తల్లిదండ్రులు కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ఆర్థికంగా పెద్ద స్తోమత లేకపోయినా కుమార్తె జిజ్ఞాసను గుర్తించి చదివిస్తున్నాము. ఆర్థికంగా ఎంతో భారమైనా నాలుగు సంవత్సరాల బిటెక్ పట్టాను పొందిన సన్నివేశాన్ని చూసి చాలా ఆనందంగా, గర్వంగా ఉంది అని అన్నారు. బీటెక్ పట్టా పొందిన విద్యార్థి కంకణాల రోహిణి మాట్లాడుతూ చాలావరకు కష్టపడి ఇష్టంగానే చదివాను. విజ్ఞాన సంస్థల సంస్థ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య చేతుల మీదుగా ఇంజనీరింగ్ లో డిగ్రీ పట్టాను స్వీకరించడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. మా తల్లిదండ్రులు కూడా నాకు సంపూర్ణ తోడ్పాటును అందించారు. వారికి సదా కృతజ్ఞతలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ లావు రత్తయ్య, భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) చైర్మన్ శాస్త్రవేత్త, జి. సతీష్ రెడ్డి భారత రక్షణ మంత్రి. సలహాదారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విమానయానం, రక్షణ రంగాలలో గౌరవ సలహాదారు. క్యాబినెట్ హోదా, ప్రొఫెసర్ కే. వెంకటేశ్వరరావు (%జీమీఖ%) రిజిస్ట్రార్, రీజినల్ లీడర్ పద్మజా శ్రీరామ్, పందిరి సంజీవరెడ్డి తదితరులుపాల్గొన్నారు.





## బివైన్స్ షాపులకు 60 వేల దరఖాస్తులు.. ఒక్కో షాపునకు సగటున 23 దరఖాస్తులు




23న లక్కీ డిప్..!

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఒక్కో దరఖాస్తుకు 3 లక్షల ఫీజు అప్లికేషన్ ఫీజుగా సర్కారుకు 18 వందల కోట్లు 2,620 మద్యం షాపులకు టెండర్లు హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శనివారం (అక్టోబర్ 18) సాయంత్రం 4 గంటల వరకు 60 వేల దరఖాస్తులు వచ్చాయి. లాటరీ పద్ధతిలో లైసెన్సులు కేటాయించేందుకు ఆబ్కారీ శాఖ సెప్టెంబర్ 25న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. నిన్నటి వరకు మందకొడిగా దరఖాస్తుల పర్వం కొనసాగింది. శుక్రవారం (అక్టోబర్ 17) ఒక్క రోజే 25 వేల దరఖాస్తులు వచ్చాయి. శనివారం మరో పది వేల మంది వైన్స్ షాపుల కోసం అప్లికేషన్లు పెట్టుకున్నారు. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల చొప్పున నాన్ రిఫండెబుల్ ఫీజును వసూలు చేసింది. దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి 18 వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన మద్యం టెండర్లకు లక్షా 32 వేల దరఖాస్తులు వచ్చాయి. వీటి ద్వారా 2,645 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ సారి రూ. 3 వేల కోట్ల అప్లికేషన్ ఫీజు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. 2023లో అసెంబ్లీ, 2024లో పార్లమెంటు ఎన్నికలు ఉండటంతో భారీగా దరఖాసులు వచ్చాయనే వాదన ఉంది. దీనికి తోడు అప్లికేషన్ ఫీజు కూడా రూ. రెండు లక్షలుగా ఉండటం కూడా కారణమంటున్నారు. ఈ సారి దానిని రూ.3 లక్షలకు పెంచారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అయినప్పటికీ దర ఖాస్తుల సంఖ్య బాగా పడిపోవడం గమనార్హం. అక్టోబర్16 వరకు 20 రోజుల్లో సుమారు 25 వేల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. శుక్రవారం రాత్రివరకు మరో 25 వేల దరఖాస్తులు రావడంతో మొత్తం దరఖాస్తులు 50వేల వరకు చేరాయి. శనివారం మరో పది వేల దరఖాస్తులు వచ్చాయి. ఇదిలా ఉండగా హైదరాబాద్ లోని ఒక మద్యం దుకాణానికి కేవలం ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్టు తెలిసింది. రిజర్వుడ్ దుకాణాలకూ గతంతో పోల్చితే దరఖాస్తులు తగ్గినట్టు సమాచారం. వ్యాపారులు సిండికేట్లుగా మారి కొన్నే దరఖాస్తులు వేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

## కానిస్టేబుల్ హత్యకు ఖండించిన దళిత నాయకుడు

**బాల్కొండ నియోజకవర్గం అఖండ భూమి భీంగల్ మండల్ అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల్ జాగర్యాల్ గ్రామానికి చెందిన గడల ప్రసాద్ దళిత నాయకుడు విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ పై కత్తులతో దాడి చేసి హతమార్చిన హంతకున్ని ఉరిశిక్ష విధించాలని న్యాయ వ్యవస్థకు కోరుతున్నామని ఆయన ఈ విషయం చాలా బాధతో చెప్పడం జరిగింది ఒక నిండు ప్రాణం తీయడం ఈ సమాజంలో ఆ రౌడీలకు ఒక ఫైషంగా మారిందని పోలీస్ శాఖ హత్య కేసులో ఉన్న రౌడీలని ఎన్కౌంటర్ చేయాలని ప్రజల సమక్షంలో కోరుతున్నాం అప్పుడే రౌడీయిజం అనేది పోలీస్ కి భయపడి ఎవరు కూడా ఇటువంటి చర్యలకు పాల్పడరని గడల ప్రసాద్ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కి కోరడం జరిగింది ఈ సమాజం సిగ్గుతో తలదించుకోవాలి కానిస్టేబుల్ ప్రమోద్ పై దాడిని ఖండించిన దళిత సంఘాల అధ్యక్షుడు గడాల ప్రసాద్ ...నిజామాబాద్ పట్టణంలో నిన్న కానిస్టేబుల్ పై కత్తితో దాడి ఘటనను ఖండించిన దళిత సంఘాల అధ్యక్షుడు గడల ప్రసాద్ యావత్ సమాజం సిగ్గుతో తలదించుకునేలా అయ్యింది నిందితుడు కత్తితో పొడిచి పారిపోగా రోడ్డుపై ప్రాణంతో కొట్టుమిట్టాడుతున్న కానిస్టేబుల్ ని అక్కడ గుమిగుడిన ప్రజలు చూస్తూ వీడియోలు తీస్తూ ఉన్నారే తప్ప ఎవ్వరు కూడా ధైర్యం చేసి తనను హాస్పటల్లో చేర్చలేదు ఎటు పోతుంది ఈ సమాజం మానవత్వం ఎక్కడ ఉంది రాత్రి భావాలు కుటుంబానికి దూరంగా ఉండి మనకు రక్షణగా నిలిచే పోలీస్ అన్న పరిస్థితి ఈ విధంగా ఉంది అంటే మరి సామాన్యుని పరిస్థితి ఏంటి ఈ సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి నేటి ప్రజలలో కనిపిస్తుంది ప్రతి పౌరునిలో బాధ్యతయుతంగా ఈ సమాజంలో బ్రతకాల్సిన అవసరం ఉంది తగిన సమయానికి ప్రమోద్ కానిస్టేబుల్ ని హాస్పిటల్ కి చేర్చినట్లయితే తన ప్రాణాలు దక్కేవి ఆ కుటుంబం ఎంతో సంతోషించేది వారి సంతోషానికి కారకులు అక్కడ సహాయం చేసిన ప్రజలే మిగిలిపోతుండే ఇప్పటికైనా ఈ సమాజంలో బాధ్యతతో కూడిన మార్పు వస్తదని ఆశిద్దాం... నిందితున్ని హత్యలు చేసిన హంతకుడికి ఎక్కడ దొరికితే అక్కడనే ఎన్కౌంటర్ చేయాలని ఈ సమాజం పోలీస్ శాఖ కి విజ్ఞప్తి చేస్తుంది అప్పుడే ప్రమోద్ ఆత్మకు శాంతి కలుగుతుందని మేము భావిస్తున్నాం జిల్లా కమిషనర్ గారికి ప్రజల ఒక విజ్ఞప్తి ఎన్కౌంటర్ లేదా ఉరిశిక్ష పడేలాగా చేయాలని యావత్ సమాజం ఆశిస్తుంది



## అన్నింటికీ కారణం మానసిక ప్రశాంతత....




**ఆలేరు అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** మానవ జీవితకాలం పెరిగేందుకు మానసిక ప్రశాంతత కారణం అని అమెరికాలో జరిగిన ఒక అధ్యయనంలో తేలింది. మానవుని మనసు మసక బారితే లేనిపోని ఆలోచనలు చోటుచేసుకుని వాటి నుండి బయటపడడానికి అనేక బలహీనతలు, దురాలవాట్లకు బలహీనులవుతున్నారని ఆ ఆధ్యాయంలో స్పష్టం అయ్యింది. ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా వైద్యులు కీలక రోగాలకు మందులు ఇవ్వడం తగ్గించి, జీవనశైలిని సరిదిద్దీపనలో పడ్డారు అని ఆ అధ్యయనంలో తేలింది. అందుకే దయాబెటిక్, బిపి ఒకటి నిరంతర అనారోగ్య అంశాలకు వైద్యులు వైద్యం ఇచ్చే పద్ధతిని మార్చుకున్నారని స్పష్టం అయ్యింది. ఇదివరకు తినకూడదు అన్న అన్ని రకాల ఆహారాలను నిరభ్యంతరంగా తినచ్చని వైద్యులు సూచించడం గొప్ప విషయం. పొద్దుటే ఉదయం కాలినడక వెళ్లేవారు ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలని అందుకోసం నచ్చిన పాటలు వినమని వైద్యులు చెబుతున్నారు. ఏం చేస్తే ఉత్సాహంగా అనిపిస్తుందో అది చేయొచ్చని నిరభ్యంతరంగా తెలుపుతున్నారు. కొందరు ఉదయం కాలినడక ఇష్టపడితే మరి కొందరు జింకు వెళ్లాలనుకోవడం, మరికొందరు రిస్క్ వాక్ చేయాలనుకుంటే, ఇంకొందరు స్టెయిర్ కేస్ వాక్ చేయాలనుకుంటున్నారని ఈ అధ్యయనంలో తేలింది. అందుకనే వైద్యులు పేషంట్ల ఇష్టానికి విడిచిపెట్టి, ఎంతో కొంత వ్యాయామం మాత్రం చేయమని సూచిస్తున్నారు. ఒక్కసారిగా వీధి వైఖరి ఇలా మారడానికి కారణం సరికొత్త అధ్యయనాలలో వెలుగు చూస్తున్న అంశాలే కారణం అని స్పష్టం అయ్యింది. ఇలా వెల్లడైనా అనేక పరిశోధనల ఫలితాలలో జపాన్ శాస్త్రవేత్తల పరిశోధన, అధ్యయనం సరికొత్తది. ఇందులో పాల్గొన్న సైంటిస్టులు చెబుతున్న విషయాలను పరిశీలిద్దాం.... మానసిక ఒత్తిడి వల్లనే గ్యాస్ సమస్య వస్తుందని స్పష్టం చేశారు. కడుపులో గ్యాస్ సమస్యను వాయువు అంటారు. ఇది రావడానికి. ముదరడానికి కారణం ఆహార లోపాల వల్ల కాదట. కేవలం మానసిక ఒత్తిడి వల్లనే ఎక్కువగా వస్తుందని స్పష్టం చేశారు. ఉప్పు ఎక్కువగా తినే వారి కంటే ఆవేశ కావేశాలను అదుపులో పెట్టుకోలేని వారిలోనే అధిక రక్తపోటు (బిపి) ఎక్కువగా వస్తుందని తేలింది. అతి బద్ధకం వల్లనే చెడు కొలెస్ట్రాల్, కొవ్వు పదార్థాలు తినే వారిలో కంటే అతి బద్ధకం వలన కొవ్వు పెరిగిన వారిలోనే చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నట్లు వారి అధ్యయనములో తేలింది. మధుమోహన్ సమస్య తీపి పదార్థాలు అధికంగా తినే వారిలో కంటే అధిక స్వార్థం, మొండితనం ఉన్న వారిలోనే ఎక్కువగా ఉన్నట్లు ఆ అధ్యయనంలో స్పష్టం అయ్యింది. అతి విచారం వల్ల అస్మా అధికం అని నిరూపణ అయింది. ప్రశాంతత లేకనే గుండె జబ్బులు అధికం అయ్యాయని తెలిపారు. ధమనుల్లో రక్తం ప్రసన్న లోపాలకు కంటే, ప్రశాంతత లోపం వల్లనే గుండె కొట్టుకోవడంలో మార్పులు వస్తున్నాయని మా అధ్యయనంలో స్పష్టం అయ్యింది, అందువల్లనే మనిషికి గుండె జబ్బులు అధికం అవుతున్నాయని తేలింది. మొత్తం మీద మానవ శరీరంలో వచ్చే సర్వరోగ మూల కారణాలు తరచి చూస్తే ఆహార అలవాట్లు కాదని మానవుని జీవన జీవన విధానానికి ప్రధాన సంబంధం అని తెలుస్తోంది. అందుకు వారు వివిధ కారణాలను చూపించారు. వారి అధ్యయనం ప్రకారం 50 శాతం ఆధ్యాత్మికత లోపం వల్ల రాగా 25 శాతం మానసిక కారణాల వలన అనారోగ్యాలకు గురవుతున్నారు. 15% సామాజిక, స్నేహ బాంధవ్యాల లోపం వలన రాగా 10% శారీరక కారణాల వల్ల రోగాలు వస్తున్నాయని స్పష్టం అయ్యింది. కడుపు మార్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆరాటపడే వారి కన్నా, జీవనశైలిని మార్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మేలని జపాన్ ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. వీరి సూచనల ప్రకారం మనం ఆరోగ్యంగా ఉండాలంటే పాటించాల్సింది స్వార్థం, కోపం, ద్వేషం, శత్రుత్వం, ఆవేశం, అసూయ, మొండితనం, బద్ధకం, విచారం వంటి వ్యతిరేక భావాలను మన నుండి వదిలించుకోవాలి. కారుణ్యం, త్యాగం, శాంతం, క్షమ, నిస్వార్థం, స్నేహభావం, సేవా భావం, కృతజ్ఞత, హాస్య ప్రియత్వం, సంతోషం, సానుకూల దృక్పథాన్ని పెంచుకొని మన జీవన ప్రమాణాలను పెంపొందించుకోవచ్చునని సూచించారు....

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఐలయ్య







**రాజపేట అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం నాడు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పండించిన ప్రతి చివరి ధాన్యం గింజలను కొనుగోలు చేసేందుకు రాష్ట్రంలోని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గల ప్రజా ప్రభుత్వం ఇప్పటికే అన్ని చర్యలు తీసుకుందని చెప్పారు. ధాన్యం కొనుగోడు కేంద్రాలకు దాన్యం విక్రయించడానికి వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అక్రమాలు, అవినీతికి చోటు లేకుండా పారదర్శకంగా కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మధర్ గౌడ్, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, బుడిగ పెంటయ్య, ఇంజ నరేష్, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు..

# పెన్సిల్ నుండ మనం ఏమి నేర్చుకోవచ్చు ..!

(పెన్సిల్ నుండి ప్రేరణ కథ)కవి,లెక్చరర్ ఉమాశేషారావ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఒకసారి ఒక చిన్నపిల్లాడు, తన అమ్మమ్మ ఉత్తరం వ్రాయడం గమనిస్తూ ఉన్నాడు. కుతూహలంతో, "అమ్మమ్మా, ఏం రాస్తున్నావు? ఏదైనా ఆసక్తికరమైనదా? నా గురించి రాస్తున్నావా?" అని అడిగాడు. అమ్మమ్మ వ్రాయడం ఆపి, మనవడి వైపు తిరిగి, "నేను నీ గురించే వ్రాస్తున్నాను, నాయనా, కానీ వ్రాసే పదాల కంటే ముఖ్యమైనది, నేను వ్రాయడానికి వాడుతున్న ఈ పెన్సిల్. ఈ పెన్సిల్ నుండి మనం నేర్చుకోగల పాఠాలను అమలు చేస్తూనువ్వుఎదగాలని నేను ఆశిస్తున్నాను", అంది. ఆశ్చర్యంతో, ఆ అబ్బాయి అమ్మమ్మ దగ్గరికి పరిగెత్తుకుంటూ వచ్చి, కాసేపు పెన్సిల్ ని నిశితంగా పరిశీలించిన తర్వాత, "ఈ పెన్సిల్ నుండి పాఠాలా? కానీ ఇందులో ప్రత్యేకంగా ఏమీ అని పించడం లేదు, అమ్మమ్మా పెన్సిల్ నుండి మనం ఏమి నేర్చుకోవచ్చు?" అనడిగాడు. అమ్మమ్మ సమాధానమిస్తూ, "అది నువ్వు వస్తువులను ఎలా చూస్తావు అనేదానిపై ఆధారపడి ఉంటుంది, నాయనా. ఈ పెన్సిల్ లో ఏడు లక్షణాలు ఉన్నాయి, వాటిని నువ్వు జీవితంలో పొందుపరచుకోగలిగితే, అది ఎప్పటికి నీతో, చుట్టుపక్కల పరిస్థితులతో ప్రశాంతంగా ఉండే ఒక అద్భుతమైన వ్యక్తిగా నిన్ను మారుస్తుంది!" అంటూ ఆ ఏడు లక్షణాలను ఇలా వివరించింది. 1. మొదటి లక్షణం:- "ఈ పెన్సిల్ లాగానే, మనమందరం జీవితంలో గొప్ప పనులు చేయగలం, అయితే మనల్ని మరింత ముందుకు నడిపించేలా ఒక చేయి ఎల్లవేళలా మనకు వెన్నుదన్నుగా ఉంటుందని మనం ఎప్పటికీ మరచిపోకూడదు. వెనకాలే ఉండి పని చేయిస్తూ, మన జీవితాన్ని కొనసాగించడంలో సహాయం పడే ఆ చేతిని మనం 'భగవంతుడు' అని పిలుస్తాం."%--%2. రెండవ లక్షణం:- అప్పుడప్పుడు, మనం మన పెన్సిల్ కొనను పదును పెడుతూ ఉంటాం. ఇది మొదట పెన్సిల్ ను కొంచెం బాధించినా, తరువాత మరింత సమర్థవంతంగా పనిచేసేలా చేస్తుంది.అదేవిధంగా, కష్ట సమయాలు జీవితంలో పెద్ద సవాళ్లను ఎదుర్కోవడానికి మనల్ని సిద్ధం చేస్తాయి, ఇది మన అంతర్గత అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తూ, మంచి మానవుడిగా మనం మారడానికి మనకు సహాయపడతాయి.". మూడవ లక్షణం:- ?"మన తప్పులను సరిదిద్దుకోవడానికి పెన్సిల్ మనకు అవకాశం ఇస్తుంది. మనం వ్రాసే తప్పులను సరిదిద్దడానికి మనం ఎల్లప్పుడూ ఎరేజర్ ను ఉపయోగించవచ్చు. తప్పులు చేయడం చెడ్డ విషయం కాదు, కానీ చాలా ముఖ్యమైనది ఏమిటంటే, ఆ తప్పులను సరిదిద్దుకోవడం, జీవితంలో ఎన్నడూ ఆ తప్పులను పునరావృతం చేయకుండా ఉండడం. బదులుగా, చేసిన తప్పుల నుండి నేర్చుకుని ముందుకు సాగగలగాలి."4. నాలుగవ లక్షణం:-బయటికి ఎంత గొప్పగా కనిపించినా లోపల ఉన్న ములుకు వ్రాయకపోతే, పెన్సిల్ యొక్క ఉపయోగం లేదు! అలాగే మన బాహ్య రూపం మన అసలైన గుర్తింపు కాదు. మన నిజమైన గుర్తింపు మన అంతర్గత రూపాన్ని బట్టి, మనం మనుషులుగా లోపల నుండి ఎలా ఉన్నాం అన్నదాన్ని బట్టి ఉంటుంది. అంతర్గత సౌందర్యం ఎల్లప్పుడూ సర్వోన్నతమైనదే!" ఐదవ లక్షణం:- "ఒక పెన్సిల్ వ్రాసిన తర్వాత తన గుర్తును వదిలివేస్తుంది, అది కొన్ని కోట్లమంది ప్రజలను ప్రేరేపించగలదు, వారి జీవితాలను మార్చగలదు!అలాగే, మన జీవితంలో మనం చేసే ఎంపికలు, మన జీవిత ప్రయాణాన్ని ప్రతిబింబిస్తూ కొన్ని గుర్తులను వదులుతాయి. అలాగే మన ఆలోచనల, చర్యల రూపంలో మనం గుర్తులను వదులుతాం. మనం వాస్తవంగా ఎవరో, అవి నిర్వచిస్తాయి." ఆరవ లక్షణం:-"ఉపయోగించిన ప్రతీసారీ పెన్సిల్ చిన్నగా అయిపోతూఉంటుంది, అలాగే జీవితం కూడా! మనకు ఇంకా సమయం ఉండగానే దాన్ని ఎందుకు ఎక్కువగా ఉపయోగించుకోకూడదు? జీవితంలో మన నిజమైన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు, దానిని నెరవేర్చుకోవడానికి ఎందుకు ప్రయత్నించకూడదు?"చివరిగా, 7. పెన్సిల్ ఏడవ లక్షణం:- %---%తన జీవితం అంతం అయ్యే వరకు పెన్సిల్ వ్రాస్తుంది. ఒక పెన్సిల్ ఒక్క రోజులో పూర్తి అయిపోవచ్చు, కానీ తాను వ్రాసినది చేసిన పని మాత్రం శాశ్వతంగా ఉండిపోతుంది!""మన చివరి రోజు వరకు మనం పెన్సిల్ లాగా ఉపయోగకరంగా, ప్రయోజనక రంగా ఉండగలమా?" అంటూ బామ్మ చిరునవ్వునవ్వుతూ,తనమనవడుఆలోచించడానికి ఒక ప్రశ్నను వదిలిపెట్టింది.ఈ ప్రపంచం ఒక అద్భుతమైన ప్రదేశం, నైతిక పాఠాలు నేర్చుకునే స్థలం కూడా.ఒక పెన్సిల్ ఇంత ఆదర్శంగా ఉంటేప్రాణం ఉన్న జీవులం ఎంత ఆదర్శంగా ఉండాలి.

# ఐదురోజుల దీపావళి..!

**అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ధన్వంతరీత్రయోదశి: వాడుకలో ధన త్రయోదశి అని అంటూ ఆ రోజు బంగారం కొనాలనే ఆశ పడుతున్నాం!! కానీ ఆరోజు "ఆయుర్వేదానికి, ఆరోగ్యానికి మూల పురుషుడు శ్రీమన్నారాయణ స్వరూపుడు అయిన "ధన్వంతరీ భగవాన్" జయంతి ! పాల సముద్రం చిలికిన సమయంలో చేతిలో అమృత భాండముతో అవతరించాడు. నరకచతుర్దశి: నరక యాతనల నుండి రక్షించమని యముడి ప్రీతి కొరకు , పితృదేవతల ప్రీతి కొరకు ముందు దక్షిణ దిశలో దీపాన్ని వెలిగించి మిగతా అన్ని దీపాలను వెలిగించాలి ! నరకుడు చనిపోయిన రోజు కూడా ఇదే రోజు!!ప్రాక్జ్యోతీషపురం(నేటి అస్సాము) ను పాలించే ' నరకుడు' నర రూప రాక్షసుడు దేవీ ఉపాసకుడు. కానీ దేవిని వామాచారంలో క్షుద్రపూజలు చేసి అనేక అద్భుత శక్తులను సంపాదించి దేవతలను కూడా ఓడించాడు ! వాడు ప్రతీ అమావాస్య పౌర్ణమికిలి నవయవ్వన రాచ కన్యలను దేవికి బలిఇచ్చేవాడు కాముకత్వంతో అనుభవించేవాడు ! నరకుని చెరాసాలలో వేలాది అందమైన మహిళలు (రాచకన్యలు) బందీలుగా వుండేవారు ! ఆదివరాహ మూర్తికి - భూదేవికి కలిగిన సంతానమే ఈ నరకుడు తామస ప్రవృత్తితో జడ్పించాడు. శ్రీకృష్ణ భగవానుడు - సత్యభామ (భూదేవీఅవతారం) తోకల సిగరుడారూఢుడై వచ్చి శక్తి ఉపాసకుడైన నరకుని శక్తి (సత్యభామ) సహకారంతో సంహరించాడు ! నరకుని పీడ విరగడైంది కావున

ఇది 'నరక చతుర్దశి' !! దీపావళి:రావణ సంహారం తర్వాత సీతారాములు అయోధ్యకు వచ్చిన శుభ సంధర్భcగా దీపావళి జరుపు కోవటం , నరకునిబాధలనుండి విముక్తి లభించిన ఆనందంలో దీపావళిని జరుపుకోవటం అనాదిగా వస్తున్న ఆచారం !! దీపం - లక్ష్మీ స్వరూపం - ఐశ్వర్యస్వరూరంజ్ఞానస్వరూపం అందుకే మనం దీపావళీ రోజు లక్ష్మీపూజలు చేస్తాము !! వ్యాపారస్తులు కొత్త లెక్కలు వ్రాసుకుంటారుబలిపాఢ్యమి:లి వామనావతారంలో శ్రీమన్నా రాయణుడు బలి చక్రవర్తిని 'మూడు అడుగుల' నేలను దానమడిగాడు !వామన వటు వు కు దానమిచ్చాడు బలి, "ఇంతింతైవటుడింతైనభోరాశిపైనల్లంతై" అన్నట్లుగా ఒక పాదంతో భూమిని, ఎంఇంకోపాదంతో ఆకాశాన్ని ఆక్రమించిన 'త్రివిక్రముడు' వేరొక పాదంతో బలిని పాతాళానికి అణచాడు ! సంవత్సరానికి ఒకసారి బలి పాడ్యమి రోజున బలి భూలోకానికి వచ్చి ఇక్కడి దీపకాంతులను చూసి మనమంతా సుఖ శాంతులతో వుండాలని ఆశీర్వదించి వెళతాడట . ఇదీ ఆయనకు వామనుడిచ్చిన వరం !యమ ద్వితీయ:లి సూర్యభగవానునికి

యముడు - శనిదేవుడు ఇద్దరు పుత్రులు ! యమున అనే ఒక పుత్రిక కలదు ! యముడు - యమున ఇద్దరూ అన్నా చెల్లెలు కదా ! తన పని (జీవులను ఆయువు మూడిన తర్వాత తన యమపాశం తో ఇడ్చుక వచ్చి వారి వారి కర్మాను సారం వారి వారికి తగిన శిక్షలు విధించే పని)లో పడి పాపం చెల్లెలింటికి వెళ్ళటం లేదు యముడు !! చెల్లి బతిమాలింది ఒకసారి మా ఇంటికి రా అన్నయ్యా !! అని బతిమాలింది చెల్లెలు!! కార్తీక శు ద్ధవిదియ టమంగళవారంఊ రోజు తీరిక చేసుకుని తన చెల్లెలింటికి వెళ్ళి హాయిగా కొద్ది సేపు వుండి భోజనం చేసి వచ్చాడు యముడు !! చెల్లెలైన యమున అన్నయ్యను ఒక వరం అడిగింది ! ఎవరైతే ఈరోజు చెల్లెలింటికి వెళ్ళి చెల్లెలికి కట్నకానుక లిచ్చి వాళ్ళింట్లో భోజనం చేసి వస్తారో వారికి యముని బాధలు లేకుండా చేయి అని అడిగింది !! ఈ యమునమ్మనే యమునా నది ! కృష్ణ భక్తురాలు ! భగినీహస్తభోజనం పేరుతో ఉత్తర భారతంలో ఈ పండుగ జరుపుకుంటారు ! ఇదీ ఐదు పండుగల కథ

# దీపావళి ఎందుకు చేసుకుంటా రు,.!



ఆరోజు లక్ష్మీపూజాలు చేయ డానికి కారణం ఏమిటి ?

**కామారెడ్డి,జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** భారతీయ సాంస్కృతిక ప్రతిలింగ, వర్గ విభేదాలకు అతీతంగా జరుపుకునే పండుగ చైతన్య దీప్తుల దీపావళి దీపావళి అంటే సంస్కృతంలో దీపాల వరస అని అర్థం. నరకాసురుడు అనే రాక్షసున్ని సంహరించిన రోజు ప్రజలు సంతోషంలో జరుపుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోనీ రావణుని చంపి సతీ సమేతంగా అయోధ్యకు వచ్చిన రోజు అని రామాయణం చెప్తుంది. ప్రతి ఏటా ఆశ్వీయుజ మాసంలో అమావాస్య రోజున దీపావళి వస్తుంది. దీపావళికి ముందు రోజు వచ్చే దాన్ని ఆశ్వీయుజ బహుళ చతుర్థి అంటారు. దీన్ని నరక చతుర్థి అని కూడా అంటారు. మహాలక్ష్మిపూజ జరుపుకోవడానికి ఒక విశిష్టత ఉంది. పూర్వం దుర్వాస మహర్షి ఒకరోజు దేవేంద్రుని ఆదిత్యానికి సంతోషించి ఒక మహిమాన్వితమైన "హారాన్ని" ప్రసాదించాడు. ఇంద్రుడు దాన్ని తిరస్కారభావంతో తన వద్దనున్న ఐరావతం అనే ఏనుగు మెడలో వేశాడు.అప్పుడు మునీశ్వరుడు దేవేంద్రున్ని శపిస్తాడు. దీని కారణంగా దేవేంద్రుడు రాజ్యమును కోల్పోయి, సర్వసంప దలను పోగొట్టుకొని దిక్కుతోచనిస్థితిలో శ్రీహరిని ప్రార్థిస్తాడు ఆ పరిస్థితిని గమనించిన శ్రీ మహా విష్ణువు దేవేంద్రున్ని ఒక జ్యోతిని వెలి గించి దాన్ని శ్రీ మహాలక్ష్మి స్వరూపంగా తలచి పూజించమని ఇస్తాడు దానికి తృప్తి చెందిన లక్ష్మీదేవి అనుగ్రహంతో పూర్వవైవం కలిగించిందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సమయంలో శ్రీమహావిష్ణువు చింతనే ఉండే మహాలక్ష్మి దేవిని ఈలా ప్రశ్నించాడు? తల్లి నీవు కేవలం శ్రీహరి వద్దనే ఉండడం న్యాయమా ? నీవు భక్తులను కరుణించవా అంటాడు. దానికి సమాధానం ఇస్తూ నన్ను త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులు వారి వారి అభిష్టాలకు అనుగుణంగా మహర్షులకు మోక్షం రూపంగా, విజయాన్ని కోరుకునే వారికి విజయలక్ష్మిగా, విద్యార్థులు ఆరాధిస్తే విద్యాలక్ష్మిగా, ఐశ్వర్యం సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మీదేవిగా ప్రసన్న రాలునవుతనని సమా ధానమిచ్చింది. అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మి పూజించేవారికి సర్వ సంపదలు చేకూరుతాయని విశ్వాసం దీపావళి చుట్టూ అనేక కథలు ఉన్నాయి. శ్రీకృష్ణుడు ,సత్యభామ సహకారంతో నరకాసురుని వధించాడు. కనుక ప్రజలందరూ తమ పీడ పెరిగిందని సంబరం చేసుకుంటారని ఒక కథ ఉంది. వ్యాపారస్తులు దీపావళి రోజున కొత్త సంవత్సరంగా పాటిస్తారు. ఆరోజు లక్ష్మీదేవి పూజ చేసి కొత్త ఖాతా పుస్తకాలు తెరుస్తారు. దీపావళి పండుగ లాంటివి ప్రపంచంలో అన్ని సమాజాల్లో ఉన్నాయి. భగినిహస్త భోజనం అనే సాంప్రదాయం కొన్ని ప్రాంతాల్లో ఉంది. దీపావళి ఐదు రోజులపండుగగా జరుపుకుంటారు. దీపావళి వేడుకలు కార్తీక శుద్ధ విదియ నుండి భాగి నిహస్త భోజనం తో ముగుస్తాయి. దీపావళి అయిన రెండో రోజున దీన్ని చేసుకుంటారు. భారతదేశంతో పాటు నేపాల్ లో కూడా జరుపుకుంటారు. ఈరోజును " పుష్ప ,ద్వితీయ వంటి అనేక పేర్లతో పిలుస్తారు. భయ్యా ,జీజీ అనే పేరుతో ఉత్తర భారత దేశంలో బాగా ప్రాచుర్యం పొందింది .బాగిణి హస్తభోజనం సోదరుని క్షేమా నికి సంబంధించినది. వాతావరణ కాలుష్యానికి హానికలుగని పటాకులను కాల్చండి.ప్రమాదాలకు దూరంగా ప్రమోదానికి దగ్గరగా ఉండండి.ఈసంత్సరం దీపావళి 20/10/25 సోమవా రం మధ్యాహ్నం 2 గంటల 39 నిమిషాలకు ప్రారంభం అయ్యి తేదీ 21/10/25 మంగళవారం నాడు సాయంత్రం 4గంటల 4 నిమిషాల వరకు ఉంది. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం అమావాస్యలోపు హారతులు తీసుకోవచ్చు. స్వాతి నక్షత్రం లేనందున కొత్తవారికి క్యాదరీశ్వరి నోములు చేసుకోరాదు. ప్రతిఇల్లు లక్ష్మీతో అంటే డబ్బులు కాదుసర్వ జనుల శ్రేయస్సు.

# పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి ప్రభుత్వం నుండి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి

ఎంసిపిఐ(యూ)పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్

**బెల్లంపల్లి అక్టోబర్ 19(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని ఏంసిపిఐ(యూ)పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏంసిపిఐ(యూ)పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...నిన్న జరిగిన నిజామాబాద్ లోనీ కానిస్టేబుల్ హత్యను పూర్తిగా ఖండిస్తు కానిస్టేబుల్ ప్రమోదును చంపిన షేక్ రియాజ్ అనే వ్యక్తిని కఠినంగా శిక్షించాలని అసలు వదిలిపెట్టే ప్రసక్తే లేదని డిమాండ్ చేస్తున్నమన్నారు. 24 గంటలు ప్రజా సేవలో ప్రజలకు అంకితమై ప్రజలకు సేవ చేస్తున్న పోలీసులపై దాడి




చేయడం అనేది క్రూరమైన చర్యగా భావిస్తున్నమన్నారు. పోలీస్ వ్యవస్థ అనేది లేకుంటే తెలంగాణ రాష్ట్రంలో చాలా దోపిడీలకు దొంగతనాలకు ఒక అడ్డగా మారుతుందన్నారు.అలాంటిది ఒక పోలీస్ కానిస్టేబుల్ ని హతమార్చడం అంటే మన తెలంగాణ రాష్ట్రానికే చెడ్డ పేరు,అలాగే ప్రజలు కూడా సెల్ఫీలకు వీడియో లోకి అంకితం కాకుండా అక్కడ జరుగుతున్న హత్యను చోద్యం చూస్తూ చిత్రీకరించడం కూడా చాలా బాధగా ఉందన్నారు.మనకోసం అహర్నిశలు కష్టపడుతున్న పోలీసు వారికి కూడా మన సహాయ సహకారాలు తప్పనిసరిగా ఉండాలని వారు కూడా మనలాగే సామాన్య ప్రజలు లాగానే కాబట్టి ప్రజలు కూడా అర్థం చేసుకొని ఒక పోలీసు వారే కాదు ఆ స్థానం లో ఎవరున్నా కూడా దయచేసి వీడియోలు చిత్రీకరించకుండా ముందు ఒక ప్రాణాన్ని కాపాడే ఆలోచన చేస్తే బాగుండేదాన్నారు.తెలంగాణలో ఉన్న ప్రతి జిల్లా వాసులకు విజ్ఞప్తి చేస్తున్న ఎవరైతే ఈ పోలీస్ కానిస్టేబుల్ హత్యకు కారణమయ్యారో అతనికి కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున 50 లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నమన్నారు...

## రామ నరసయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**మోటకొండూర్ అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిడి రామ నరసయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడు అన్నారు. ఆదివారం నాడు రామ నరసయ్య భౌతిక దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం బీర్ల ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, రామ నరసయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల



**యాదగిరిగుట్ట అక్టోబర్ 19.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామానికి చెందిన కల్లేపల్లి సత్తమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత హుటాహుటిన సత్తమ్మ నివాసానికి వెళ్లి, పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సత్తమ్మ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## కురుమ సంఘం విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్....



**ఆలేరు అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికపరంగా, విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే కురుమ సామాజిక వర్గం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం నాడు హైదరాబాదులోని నాగోల్ లోని బీరప్ప ఆలయం ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర కురుమ సంఘం విస్తృతస్థాయి సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎగ్గే మల్లేశం అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కురుమలు నీతి, నిజాయితీ కి మారుపేరుగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర కమిటీ సూచనల మేరకు జిల్లా కమిటీలను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం అభ్యర్థి క్యామ మల్లేశం, రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

## డిసిసి అధ్యక్ష పదవికి శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు



**భువనగిరి అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్ ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ పరిశీలకులు శరత్ రౌత్, ఎమ్మెల్యే మట్ట నాగ రాగమయి, రంగనాథులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గత 25 సంవత్సరాల నుండి పనిచేస్తున్నానని అన్నారు. గతంలో జడ్పిటిసి, సర్పంచ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా, ప్రస్తుతం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పని చేస్తున్నానని వివరించారు. డిసిసి అధ్యక్షులుగా తనకు అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడానికి, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని రెండవసారి అధికారంలోకి తీసుకురావడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్, నాయకులు ద్యాప కృష్ణారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కోల్కొండ యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు నూనెముంతల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు....

## మాజీ హెూంమంత్రి కుందూరు జానారెడ్డికి వివాహ పత్రికను అందజేసిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి దంపతులు

**ఆలేరు అక్టోబర్ 19.(అఖండభూమి న్యూస్):** ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ద్వితీయ కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను ఆదివారం నాడు హైదరాబాదులోని మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి పొందూరు జాన రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వివాహ పత్రికను అందజేశారు.....



## 24న జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయండి....

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ పిలుపు....



**భువనగిరి అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** అక్టోబర్ 24 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్ లో నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు ఆయన భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదల సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి, నేటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. జిల్లాలోని ఆరు మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం కూడా తొలగిస్తామని చెప్పి, ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా భూ సమస్య, నిర్వాహ సతుల సమస్య ప్రధానంగా ఉందని చెప్పారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న రైతాంగం తో పాటు భూమిపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 24న జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమావేశంలో భూ సమస్యలపై చర్చించి, కార్మికుల హక్కుల కోసం పోరాడుతామని అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు....

## విధినిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏఎన్ఎం సుజాత కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలి....

సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లేశం డిమాండ్....

**రామన్నపేట అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** తమ విధి నిర్వహణలో భాగంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏఎన్ఎం సుజాత కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించి, ఆదుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన సుజాత పార్థివదేహానికి ఆదివారం నాడు రామన్నపేట ఏరియా హాస్పిటల్ లో పోస్టుమార్టం అనంతరం సుజాత పార్వతీహంతో ప్రధాన రహదారిపై బైఠాయించి, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోవడంతో పోలీసులు రాస్తారోకో చేస్తున్న సిఐటియు నాయకులను, ఏఎన్ఎం ల దగ్గరికి వచ్చి, రాస్తారోకో విరమించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ, ప్లే కార్డులను ప్రదర్శించారు. అనంతరం ఆయన మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్ప తో కలిసి మాట్లాడుతూ శనివారం నాడు వర్కట్పల్లిలో విధులు ముగించుకుని తిరుగు ప్రయాణంలో ప్రమాదం జరగడంతో సుజాత అక్కడికక్కడే మరణించింది అని చెప్పారు. సుజాత మరణించిన విషయం తెలుసుకున్న జిల్లా వైద్యాధికారి కనీసం పరామర్శించకపోవడం, కుటుంబానికి సహకారం పై ప్రభుత్వం నుండి ప్రకటించకపోవడం దురదృష్టకరమని అన్నారు. వెంటనే సుజాత కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రతి వైద్య సిబ్బందికి 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. కానీ నేటికీ వైద్య సిబ్బందికి ఎక్కడ ఆ పథకం అమలు కాలేదని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం సుజాత కుటుంబానికి 50 లక్షల రూపాయల సెక్స్ చేసే చెల్లించకపోతే, సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సుజాత మరణంతో తన ఇద్దరు చిన్నపిల్లలు, కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యరంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకొని జిల్లా వైద్యాధికారులతో చరవాలలో సంప్రదించారు. రెండు రోజులలో కలెక్టర్ రిపోర్టు ప్రవేశపెట్టేందుకు సమయం కావాలని, కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోరిగే సోములు, జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, నాయకులు కందుల హనుమంతు, అప్పం సురేందర్, జనపల రాములు, గాదె నరేందర్, మీనా, సుమతి, విజయలక్ష్మి, రత్న బాయ్, నాగలక్ష్మి, సునంద, సుజాత కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....



అఖండ భూమి

సోమవారం 20-10-2025

## 3.5 కిలోల గంజాయి తో ముగ్గురు అరెస్ట్.



**జి.మాడుగుల, అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రంలో ఆదివారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనం తో తీసుకు వస్తున్నా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. గంజాయి 3.5 కిలోలు ఉందని, రవాణా కు పాల్పడిన ముగ్గురిని అరెస్ట్ చేసినట్టు, వారి వద్ద నుండి మూడు సెల్ ఫోన్ లూ సీజ్ చేసినట్టు ఎస్సై షణ్ముఖరావు తెలిపారు.

## పుల్లల చెరువులో బోనాలు సమర్పించడానికి వెళ్తున్న భక్తులు.





**పుల్లల చెరువు అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారికి గత మూడు రోజులుగా ప్రత్యక పూజలు నిర్వహించారు.గత మూడురోజులుగా పోలేరమ్మ,గంగమ్మ,పోతరాజు దేవతలకు నీటితో అభిషేకం నిర్వహించారు. శనివారం గ్రామంలో వనభోజనాలు నిర్వహించారు.ఆదివారం గ్రామస్థులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి,గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.గ్రామంలో వర్షాలు కురిసి, గ్రామస్థులు పాడి పంటలతో వర్ధిల్లాలని గ్రామదేవతలకు మొక్కుకున్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆదివారం పలు శుభకార్యాలకు హాజరయ్యారు. రాజపూడి గౌరీ శంకర్ ఫంక్షన్ హాల్ లో రాజపూడి గ్రామానికి చెందిన పట్టాని వారి ఓణీల ఫంక్షన్ కు హాజరై ప్రశాంతి, జ్యోతిలను ఆశీర్వదించారు. అనంతరం గోకవరం రోడ్డులోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో, కోడూరి వారి ఓణీల ఫంక్షన్ హాజరై జాహ్నవి ప్రియ ను ఆశీర్వదించారు. అనంతరం సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న కోండ్రోతువారి వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులు హరికృష్ణ ఉమాదేవి దంపతులను ఆశీర్వదించారు. అనంతరం పరిణయ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న నీలాద్రి రావు పేట కురుకూరి జడ్జి గారి కుమారుడు వివాహ రిసెప్షన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, తోట రవి, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, బుర్రి సత్తిబాబు, నీలం శ్రీను, భూపాలపట్నం ప్రసాద్ పాలచర్ల నాగేంద్ర చౌదరి, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు, ఉప్పలపాటి బుల్లెబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, రాయి సాయి, మారిశెట్టి రాధా, కింగం రామకృష్ణ, కాట్రగడ్డ సురేష్, మారిశెట్టి గంగ, కొండ్రోతు శ్రీను, కోడూరి రమేష్, సాంబతుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు గోకవరం మండలంలో ఘనంగా! ఫ్లెక్సీలు, బాణాసంచాలు, కేక్ కట్‌తో జరుపుకున్న ఆనందోత్సాహం





**గోకవరం అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు సందర్భంలో గోకవరం మండలం తెలుగు యువత అధ్యక్షులు పల్లేల బాబీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఘన వేడుకలు నిర్వహించారు. గోకవరం పట్టణం మొత్తం ఫ్లెక్సీలు, రంగురంగుల అలంకరణలతో వెలుగొందింది. ముఖ్య అతిధుల రాక కోసం ప్రత్యేక స్వాగత ద్వారం ఏర్పాటు చేసి, బాణాసంచాలు కాల్చి, ఉల్లాసవంతమైన వాతావరణంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పల్లేల బాబీ మాట్లాడుతూ, "జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజల నేత జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేట వెళ్లి ఆయనకు శు భాకాంక్షలు తెలియజేసిన తరువాత, గోకవరం నాయకులతో కలిసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాం. మా ఎమ్మెల్యే ప్రజా నాయకుడిగా ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉన్నారు" అని తెలిపారు. వేడుకల్లో మంగ రౌతు రామకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బత్తుల సత్తిబాబు, గోకవరం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రాయవరపు శ్రీను, జనసేన టౌన్ ప్రెసిడెంట్ పదిలం మురళి, మండిగ గంగాధర్, గోకవరం టౌన్ టిడిపి అధ్యక్షులు పైల శ్రీను, చిటికెల పాండు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్త చిట్టిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనసేన నాయకులు గమిని దుర్గాప్రసాద్, గున్నూరు లాజర్, తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు. వీరి ఉల్లాసం, ప్రజల సంతోషం వేడుకను మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దింది.

## సుమన్ టీవీ బిల్డర్స్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల.....






**హైదరాబాద్ అక్టోబర్ 19.(అఖండభూమి న్యూస్):** హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో గల నోవేటెల్ లో ఆదివారం నాడు సుమన్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన బిల్డర్స్ అవార్డ్స్ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు బిల్డర్స్ కంపెనీలకు ఆయన అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమన్ టీవీ చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుమన్ టీవీ యాజమాన్యం, సిబ్బంది, వివిధ రంగాల ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు....

## గెలుపే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీకి సిద్ధం అర్హులైనవారికి ఇళ్లపట్టాలు పంపిణీ శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్



**యానాం అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** యానం జి.వి.ఎస్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన కార్యకర్తలు-నాయకులు సమావేశంలో శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ దివంగతనేత మాగాపు సుబ్బారావు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పలుఅంశాలపై మాట్లాడుతూ పుదుచ్చేరి అసెంబ్లీకి వచ్చే ఏడాది 2026 ఏప్రియల్ లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో యానాం నియోజకవర్గం నుంచి గెలుపే లక్ష్యంగా పోటీకి సిద్ధంగా ఉన్నానని తన విజయానికి కార్యకర్తలు అందరూ సైనికుల్లా పని చేయాలని,ఎన్నికలు సమీపించే తరుణం ఆసన్నమైందని ప్రతీ కార్యకర్త ఒక సైనికుడు వలే పనిచేసి దేశాన్ని ఏవిధంగా సైనికులు కాపాడుతారో అదే రీతిలో యానాన్ని కాపాడుకోవాలన్నారు. తనపై విమర్శలు చేసేవారికి అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించే వారికి త్వరలోనే తగిన గుణపాఠం ఉంటుందన్నారు. యానం ఓటర్లు తన వైపే ఉన్నారని,ఎవరు ఎన్ని మాటలు మాట్లాడినా, పనులతోనే సమాధానం చెపుతానని అన్నారు. రాజకీయాన్ని మల్లాడి కృష్ణారావు వ్యాపారంగా మార్చారని విమర్శించారు.ఏ వ్యాపారం చేయకుండా మల్లాడి కృష్ణారావుకు అంతఆస్తి ఎలా సంపాదించారని ప్రశ్నించారు....సి.ఎం సైతం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని పనుల కోసం గంటల తరబడి ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. నీతి- నిజాయితీగా పనిచేసే తనకే యానాం ఓటర్ల మద్దతు ఉంటుందని గొల్లపల్లి తెలిపారు. ఈనెల 23వ తేదీన తమ కుమారుని పుట్టినరోజు నాడు నిరుపేదలకు సొంత ఇల్లు కట్టుకునే విధంగా కార్యాచరణ చేపట్టానని ఆ వివరాలు తెలియజేస్తానని, యానం నియోజకవర్గ పరిధిలో అర్హులైనవారికి ఇండ్ల పట్టాల పంపిణీకి ఇప్పటికే ప్రణాళికను సిద్ధంచేశానని,నా సొంతనిధులతో భూములు కొనుగోలుచేయనున్నట్లు గొల్లపల్లి తెలిపారు. గత కొన్నేళ్లుగా ఇళ్లపట్టాలు లేకుండా నిర్లక్ష్యానికి గురైన వారి జాబితాను తానే స్వయంగా సిద్ధం చేశానని ఈ విషయంలో ఎవరి జోక్యం ఉండదని ఈనెల 23న అర్హులైన వారి జాబితాను ప్రకటిస్తానని,నేను ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటినుంచి అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలును సుమారు 30కోట్లతో అమలు చేసినట్లు పేర్కొన్నారు. సి.ఎస్.ఆర్-ఎమ్మెల్యేల్యాడ్ - ఆదిద్రావిడ తదితర శాఖల ద్వారా వచ్చిన నిధులును వెచ్చించినట్లు గొల్లపల్లి తెలిపారు.పలుపనులు పూర్తికాగా కొన్ని వివిధ దశల్లో ఉన్నాయని త్వరలో ఆదిద్రావిడ నిధులు కోట్లాది రూపాయిలు విడుదలవుతాయని ఆవిధంగా పనులు ప్రారంభమవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పండు సిద్ధార్థ కుమార్,నక్కల సుబ్బన్న,కాకి నాగేశ్వరరావు, తాజుద్దీన్బాబా,ఎండి అన్సారి,ఎస్.ఆర్.ఎంటి మూర్తి, సబతి లోకేష్, మహిళలు,పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## గుర్రాయి జలపాతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దండి.



**జి.మాడుగుల, అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా జీ మాడుగుల మండలం కుంబిడి సింగి పంచాయితీకి చెందిన గుర్రాయి గ్రామంలో ఆదివారం టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు పర్యటించారు. ప్రకృతి అందాలతో, కొండల నడుమ , పొడవైన చాపరాతి మీదుగా జలపాతం ప్రవహిస్తూ ఉంది. ఈ జలపాతం ఇరువైపులా పెద్ద కొండలు ఉండడంతో కిలోమీటర్లు పొడవునా చాపరాతి ఉండడంతో కొండల పైనుంచి వచ్చే నీరు చాపరాతి మీదుగా వెళ్లడం ప్రకృతి ప్రియులకు ,సందర్శకులకు ఆకర్షిస్తుంది. జి మాడుగుల మండల కేంద్రం నుండి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ జలపాతాన్ని అభివృద్ధి చేస్తే స్థానిక గిరిజన ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని, జిల్లా కలెక్టర్ , ఐటీడీఏ పీవో ఈ జలపాతాన్ని సందర్శించి టూరిజం స్పాట్ గా డెవలప్ చేయాలని స్థానిక గ్రామస్తులు, యువత కోరుతున్నారు. ఈ జలపాతాన్ని ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు ప్రత్యక్షంగా చూడాలని ఘనంగా ఆహ్వానించి జలపాతం వద్ద తీసుకువెళ్లి జలపాతం యొక్క వివరాలను గ్రామస్తులు మరియు యూత్ సభ్యులు తెలియపరిచారు. ఈ కొండల నడుమ ఉన్న ఈ గుర్రాయి జలపాతాన్ని పర్యటించిన అనంతరం కిల్లు వెంకట రమేష్ నాయుడు మాట్లాడుతూ అరకు దగ్గరలో ఉన్న చాపరాతి టూరిస్ట్ స్పాట్ కన్నా అందంగా ఉందని, పర్యాటకుల్ని బాగా ఆకర్షిస్తుందని తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు ఈ జలపాతాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తామని జలపాతం వద్ద గ్రామస్తులకు తెలియపరిచారు. ఈ జలపాతం అభివృద్ధి చేస్తే ఖచ్చితంగా మంచి టూరిజం ప్రాంతంగా తీర్చబడుతుందన్నారు. గుర్రాయి జలపాతానికి సంబంధించిన వివరాలు ఏపీ టూరిజం ఎం.డి ఆమ్రపాలి గారికి మరియు చైర్మన్ నూకసాని బాలాజీ గారికి తెలియపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాతే రామారావు, మాజీ సర్పంచ్ రామన్న దొర, టిడిపి సీనియర్ నాయకులు కొండపల్లి పిన్నయ్య, శోభ శ్రీను, మాతే కామరాజు, మాతే లక్ష్మయ్య , లక్కీ బాలయ్య దొర, లకే రామకృష్ణ , మత్స్యరాస నారాయణరాజు , పూజారి దేవి నాయుడు, తుర్రే కొండబాబు,బురిటి మోహన్ బాబు, మాతే మత్స్యకొండ బాబు, బురిటి జయంత్ బాబు, గడుగు బాలకృష్ణ గడువు మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## "చట్టాల అమలు లేకపోతే ఆదివాసీల హక్కులు దూరం" ఎ దిరిసిన పల్లి సభలో కుంజ శ్రీను హెచ్చరింపు, అధికారులపై క్రిమినల్ చర్యలు కోరారు



**రంపచోడవరం, అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం దిరిసిన పల్లి గ్రామంలో ఆదివాసి హక్కుల చట్టాలపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. సభలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను పాల్గొని, చట్టాల అమలు కాబడకపోతే భవిష్యత్తులో ఆదివాసీల హక్కులు తీవ్రంగా ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ, 1/70 ఏజెన్సీ చట్టం పటిష్టంగా అమలు కాకపోవడం వలన ఆదివాసి భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, నాన్ ట్రైబల్స్ వలసల కారణంగా చట్టాలు నీరుగా మారుతున్నాయని వివరించారు. 1/70 చట్టం విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లకు మూలాధారం అని, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆదివాసి భవిష్యత్ తరాలకు హక్కులు కోల్పోవచ్చని అన్నారు. అయితే, ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ కట్టడాలు, భూ అక్రమణలకు పాల్పడిన అధికారులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, చట్ట ఉల్లంఘనలో పాల్పడిన నాన్ ట్రైబల్స్ పై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, జీవో నంబర్ 3 ద్వారా ఉద్యోగ రిజర్వేషన్ అవకాశాలను చట్టబద్ధం చేయాలని కుంజ శ్రీను పేర్కొన్నారు. సభలో అదనంగా డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు, డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్, ఆదివాసి పెద్దలు కారం పోతురాజు దొర, బెల్లం చిన్న ల దొర, బెల్లం వెంకటలక్ష్మి, కారం రాంబాబు, కారం సుబ్బలక్ష్మి, బంధం మల్లమ్మ, పోడియం జోగమ్మ, బల్లెం బుల్లెమ్మ, కోసు వీరస్వామి దొర తదితరులు పాల్గొని, చట్టాల అమలుపై సమగ్ర చర్చలు జరిపారు. కుంజ శ్రీను చివరగా, ఆదివాసులు తమ సంస్కృతిని పాటిస్తూ, చట్టాల అమలు కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## దీపావళి కి నిబంధనలు తూచ్ పై అధికారుల ప్రమాణాలు పట్టించుకోలేదొచ్చు



**బాల్కొండ నియోజకవర్గం అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ప్రజల భద్రత పట్ల అధికారుల నిర్లక్ష్యం జనవసలా మద్యే పటకుల దుకాణలుఅక్కడ ఏలాంటి ప్రమాణాలు చూడని అధికారులు నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో రేపే దీపావళి జరుపుకోనున్న నేపథ్యంలో ప్రజల భద్రత కోసం భీంగల్ యువత అధికారులు వద్ద వినతులు సమర్పించినప్పటికీ వాటిని పట్టించుకున్నట్టు కనిపించడం లేదు. అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు. ప్రమాదాల నివారణ కోసం వేడుకలను పట్టణానికి దూరంగా నిర్వహించాలనే సూచనలపై చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. వ్యాపార వేత్తల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తూ అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పటాకులు, వేడుకల ఏర్పాట్లు జనాభా మధ్యలోనే జరుగుతుండటంతో భద్రతా చర్యలు పూర్తిగా లేమన్న భావన వ్యక్తమవుతోంది.షాప్ లకి మధ్య దూరం లేకపోవడం, రేకుల షెడ్డు లేకపోవడం ముఖ్యంగా జనవసలా మధ్యలో ఉండడం భయందోళన కలిగిస్తుంది. ప్రజల ప్రాణ భద్రతపై దృష్టి పెట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ నాయకుల ఒత్తిడితో అధికారులు చూసి చూడనట్లు వివరించారని ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి గత సంవత్సరం మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేస్తే మళ్లీ అక్కడ ఇవ్వబోమని హామీ ఇచ్చినప్పుడు మళ్ళీ అక్కడే పటాకుల దుకాణాలు పెట్టడం ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు కొందరు రాజకీయ నాయకులు తన రాజకీయం బలంతో అధికారులపై ఒత్తిడి చేసి అక్కడే నే షాపులు పెట్టించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఈ వివారంపై పై అధికారులు చర్యలు తీసుకోవాలని అక్కడ నివాసం ఉన్న ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన అతహార్....



**భువనగిరి అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం జిల్లా కేంద్రానికి చెందిన మహమ్మద్ అతహర్ ఆదివారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ పరిశీలకులు శరత్ రౌత్ కు తన దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా నూతన అధ్యక్షులు నియమించడానికి ఏఐసిసి పరిశీలకులను నియమించడం జరిగిందని అన్నారు. ఆ క్రమంలోనే జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరించాలని చెప్పారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని మైనార్టీలకు కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన ఏఐసీసీ పరిశీలకులు శరత్ రౌత్ ను కోరారు....

## వరంగల్ కు తరలి వెళ్ళిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు....






**ఆలేరు అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసనగా చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం కోసం ఆదివారం నాడు వరంగల్ నగరంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ, సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ, సుంచు ప్రేమ్ మాదిగ, ఎర్ర శంకర్ మాదిగ, చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ, ప్రభాకర్ మాదిగ, బోయ నరేష్ మాదిగల నాయకత్వంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు....

# అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం యువత ఉద్యమించాలి



సిపిఎం కేంద్ర నాయకులు వీరభద్రం పిలుపు...








**రామన్నపేట అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** సమాజంలో జరిగే సామాజిక, ఆర్థిక, అసమాన తలపై యువత ఉద్యమించాలని సిపిఎం కేంద్ర నాయకులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో జరిగిన యువ కమ్యూనిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మతోన్మాదం, మనువాదం, మదకద్రవ్యాలకు యువత దూరంగా ఉంటూ, మార్క్సిజాన్ని అవగాహన చేసుకోవాలని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రామన్నపేట మండలంలో కమ్యూనిస్టుల సత్తా చాటేందుకు యువ కమ్యూనిస్టులు భాగస్వామ్యం కావాలని సూచించారు. విశ్వ మానవాళిలో మహోన్నతమైన సిద్ధాంతం కమ్యూనిజం అని అన్నారు. అసమానతలు లేని సమసమాజం కోసం యువత పాటుపడాలని కోరారు. నిరంతరం కమ్యూనిస్టులు పురోగమన శక్తులు అని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులం, మతం, ప్రాంతాల పేరుతో ప్రజలను విభజించి కుప్పం గడుపుకుంటుందని ఆరోపించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, యువతకు ఉపాధి అవకాశాలను దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులం, మతం, ప్రాంతం పేరుతో బిజెపి ప్రభుత్వం సాగిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనపై యువ కమ్యూనిస్టులు ఉద్యమించి, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం ఉద్యమించేది, పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని స్పష్టం చేశారు. నరేంద్ర మోడీ పెద్దన్న, అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ సైతం ఆ దేశ ప్రజల ఆగ్రహానికి గురవుతున్న పరిస్థితి ప్రస్తుతం నెలకొన్నదని అన్నారు. కులం, మతం, ప్రాంతాల పేరుతో ప్రజలను విభజిస్తూ, తన ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటున్న కేంద్ర ప్రభుత్వ అసలు స్వరూపాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాల్సిన బాధ్యత యువ కమ్యూనిస్టులపై ఉందని స్పష్టం చేశారు. ఆ బాధ్యతను యువ కమ్యూనిస్టు నాయకులు తమ భుజాలపై వేసుకొని పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, తాజా మాజీ వైస్ ఎంపీపీ నాగాటి ఉపేందర్, యువ కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. యువ కమ్యూనిస్టు సమ్మేళనం సందర్భంగా ముందుగా ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించి, ప్రజలలో కమ్యూనిస్టు ఉద్యమాలపై జోష్ నింపారు......

# బీసీ సంఘాల రాష్ట్ర బందును విజయవంతం చేసిన ప్రజలకు అభినందనలు



బీసీ సంఘాలు, అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు....

**ఆలేరు అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42% రిజర్వేషన్లను పార్లమెంటులో బిల్లు పెట్టి, చట్టం చేసి, ఆమోదించి, జీవోను విడుదల చేయాలని కేంద్రంలోని బిజెపి పార్టీని డిమాండ్ చేస్తూ, ఎలాంటి చట్టబద్ధత, ఆచరణ సాధ్యం కానీ రిజర్వేషన్ల జీవన విడుదల చేసిన కాంగ్రెస్ మోసాన్ని ఎండగడుతూ బిసి హక్కు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించరాదాన్ని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బందును విజయవంతం చేసిన ఆలేరు ప్రజలకు, వ్యాపారవేత్తలకు, వృత్తి సంఘాలకు, ఉపాధ్యాయ, ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు, బ్యాంకు, పెట్రోల్ బంక్, యాజమాన్యాలకు, ఉద్యోగులకు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలకు, అన్ని వర్గాల వ్యాపారులకు ఆలేరు నియోజకవర్గ బీసీ సంఘాలు, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, సిపిఐ ఎంఎల్, బిఆర్ఎస్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పేరపు రాములు, రాచకొండ జనార్ధన్, మోరిగాడి చంద్రశేఖర్, చెక్క వెంకటేష్, పుట్ట మల్లేష్, చేమిడి ఉప్పలయ్య, పూల నాగయ్య, తుంగ కుమార్ లు ఉద్యమాభినందనలు తెలిపారు. బందు సందర్భంగా ఆందోళనకారులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్, బందులో పాల్గొని విజయవంతం కోసం కృషి చేస్తున్న కార్యకర్తలు, నాయకులు, ఉద్యమకారుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కళ్ళకు అడివయ్య, చీరబోయిన కొమురయ్య, చెక్క పరుశురాములు, బొట్టు పాముల శ్రీనివాస్, రాజు, వంగాల నరసింహారెడ్డి, నమిలే అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు....

# జర్నలిస్టుల నూతన కమిటీ ఎన్నిక















**పుల్లల చెరువు అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండలం జర్నలిస్టుల యూనియన్ ఎన్నికలు అదివారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి.ఈ ఎన్నికలకు సీనియర్ పాత్రికేయులు వెంకోబరావు. బంకా శ్రీనివాస్ రావు,గురునాథం,సమక్షంలో నిర్వహిచబడ్డాయి. అదేవిదంగా మండలంలోని పత్రికా ప్రతినిధులు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, ఏకగ్రీవంగా కొత్త నిర్వాహక యూనియన్ అధ్యక్షుడుగా ఆరేవుల యేసోబు,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అదేవిదంగా గౌరవ అద్యక్షులుగా కాసులనాటి పురుషోత్తం.ప్రధాన కార్యదర్శిగా, లెక్కల అనీల్‌కుమార్ ని ,ట్రెజరర్‌గా సభ్యులు కుడుముల సుందరరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సభను ఉద్దేశించి కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు ఆరేవుల యేసోబు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, గౌరవం యూనియన్ మరింత చురుకుగా పనిచేస్తుంది. సామాజిక సమస్యలను వెలుగులోకి తేవడంలో మీడియా పాత్ర అత్యంత ప్రధానమైందని అన్నారు. ప్రతి సభ్యుడు బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ప్రధాన కార్యదర్శి లెక్కల అనీల్‌కుమార్ మాట్లాడుతూ యూనియన్ కార్యకలాపాలను గ్రామస్థాయి వరకు విస్తరించి, యువ జర్నలిస్టులకు మార్గదర్శక శిక్షణా శిబిరాలు నిర్వహించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం అన్నారు.గౌరవ అధ్యక్షుడు కాశులనాటి పురుషోత్తం మాట్లాడుతూ పుల్లల చెరువు జర్నలిస్టుల యూనియన్ గత కొన్ని సంవత్సరాలుగా ప్రాంతీయ వార్తా విలువను పెంచే విధంగా విశేష సేవలందిస్తోంది. కొత్త బృందం కూడా అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆశిస్తున్నాను అన్నారు.కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, వివిధ పత్రికల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం చివరగా ఎన్నికైన సభ్యులకు పూలమాలలు వేసి సత్కరించారు.ఈకార్యక్రమలో తోటి జర్నలిష్టులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆగ్రహం వచ్చిన వేళ ఏం జరుగుతుంది



**హైదరాబాద్ అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు స్థిమితంగా ఉంటారు. ఎప్పుడు ఆలోచన ఆత్మకంగా నిర్ణయాలు తీసుకుంటారు. ప్రతిపక్షాలపై మాత్రమే ఆయన సమయం, సందర్భం చూసుకొని విమర్శనాస్త్రాలు సంధిస్తారు. అలాంటిది ఆయన తొలిసారి ఉద్యోగులు, ఉన్నతాధికారులు, శాఖల అధిపతులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో ఉన్నతాధికాల నుండి, ఉద్యోగుల వరకు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తాను చెప్పిన పనులను కూడా అధికారులు చేయకపోవడమే ఆశ్చర్యంగా ఉన్న, ఇది నిజం, ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నేను చెప్పిన తర్వాత కూడా మీరు చేయకపోతే నేను ఏం చేయాలి అంటూ శాఖాధిపతులను ఆయన నిలదీశారు. చెప్పిన పని చేసేందుకే ప్రభుత్వం ఉద్యోగులను నియమించుకుంటుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. జిల్లాలో పర్యటించడం లేదని, గత నెలలో నిర్దేశించుకున్న పల్లెనిద్రలో కేవలం ఒకరిద్దరు కలెక్టర్లు మాత్రమే పనిచేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. హాలో ములుగు జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. క్షేత్రస్థాయిలో గురుకుల పాఠశాలను ఆయన తనిఖీ చేయడం, అక్కడే పల్లెనిద్రపు ఉపక్రమించి, సమస్యలు పరిష్కరించేలా అధికారులతో చర్చించిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. ఎన్నిసార్లు చెప్పిన వినని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ప్రతి పనిని రికార్డు చేయాలని సూచించారు. పొడబాట్లు పనికిరాని అన్నారు. ప్రభుత్వం అనేది కార్యక్రమాలు చేస్తుందని కానీ వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం అనేది వ్యయ ప్రయోసాలకు ఓర్చుకొని చేస్తున్న పనులను కూడా అధికారులు పట్టించుకోకపోతే ఎలా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. తానే తిరగాల్సి వస్తుందని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు. కార్యక్రమాల నిర్వహణ, రికార్డులను నమోదు కూడా అధికారుల బాధ్యతను అని స్పష్టం చేశారు. ప్రతి నెల చివరి వారంలో తనకు నివేదికలను పంపించాలని ఆదేశించారు. శాఖల పనితీరు ధ్వనంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆయా శాఖలో తీసుకున్న విధంగా పనులు చేయడం లేదని అన్నారు. దీనివల్ల క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య దూరం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తాను చేయించుకున్న సర్వేలలో పలు లోపాలు కనిపించాయని చెప్పారు. దీనికి అధికారులే బాధ్యులని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా అధికారులు ఏం చేస్తున్నారు, శాఖలో ఏం జరుగుతుందన్న విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆగ్రహం వెనుక మంత్రి కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ వ్యవహారమే ప్రధాన కారణమని తెలుస్తోంది. ఉద్యోగులు తమ తల్లిదండ్రులను పట్టించుకోవడంలేదని, అలాంటి వారిని ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తల్లిదండ్రులను పట్టించుకోకుండా, వారిని అనాధాశ్రమాల్లో చేర్పించే వారి జీతాలను ప్రభుత్వమే మినహాయించి, వారి తల్లిదండ్రుల ఖాతాలలో జమ చేస్తుందని స్పష్టం చేశారు. ఇటీవల మహబూబ్నగర్ కు చెందిన ఉన్నతాధికారి తన తల్లిదండ్రులను తలాదాశ్రమంలో చేర్పించిన వార్తలు రావడంతో ముఖ్యమంత్రి ఈ విషయంపై తీవ్రంగా స్పందించారు....

# చిరు వ్యాపారులకు శాశ్వత విక్రయ కేంద్రాలను కేటాయించాలి....

ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్ డిమాండ్.....



**భువనగిరి అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జగదేవ్పూర్ చౌరస్తా లో గల చిరు వ్యాపారులకు ప్రభుత్వం శాశ్వత విక్రయ కేంద్రాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు జగదేవ్పూర్ చౌరస్తాలోని పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వచ్చిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని చిరు వ్యాపారులతో కలిసి అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగుదాపూర్ ఎక్స్ రోడ్డులోని చిరు వ్యాపారుల విక్రయ కేంద్రాల వెనుక గల సిసి బ్యాంకు ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తే వాటికి అద్దెలు చెల్లిస్తారని అన్నారు. నిరుపేదలైన చిరు వ్యాపారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కృషి చేయాలని కోరారు. భువనగిరి అభివృద్ధిలో భాగంగా జగదేవ్పూర్ చౌరస్తాను. వెడల్పు చేస్తున్నామని చిరు వ్యాపారుల డబ్బాలను సరి చేసుకోవాలని, చిరు వ్యాపారుల విక్రయ కేంద్రాలను తొలగించే ఉద్దేశం లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారని అన్నారు. చిరు వ్యాపారుల కోసం ప్రత్యామ్నాయ ఆలోచనలు రూపొందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, వ్యాపారుల అధ్యక్షులు గుర్రాల శ్రీను, ఉపాధ్యక్షులు మంద బాబు, ఎండి జియాఒద్దీన్, ప్రధాన కార్యదర్శి కిషన్ లాల్, సహాయ కార్యదర్శి స్వప్న, కోశాధికారి ఎండి ఖలీల్, నాయకులు గుర్రాల పాండు, సామల జంగయ్య, ఎండి సాజిద్, ఆంజనేయులు, హెరికర్ చోట్, మహేష్, తదితరులు పాల్గొన్నారు....

# పార్టీ విజయానికి కష్టపడి పని చేయాలి

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు





**ప్రత్తిపాడు అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కిర్లంపూడిలో మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం నివాసంలో వైసీపీ పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ని, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ను కలిసారు. గిరిబాబు మాట్లాడుతూ వైసీపీ పార్టీ మళ్లీ పార్టీ అధికారంలోకి వస్తుందని పార్టీ విజయానికి అందరూ కష్టపడి పని చేయాలన్నారు.

# దీపావళికి పేకాట ఆడితే ఉపేక్షించం

-100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయండి..

-ఫోన్ చేస్తే వివరాలను గోప్యంగా ఉంచుతాం..

-ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 19 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, దీపావళికి పేకాట ఆడితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు. ఆర్మూర్ పట్టణంతో పాటు, మండలంలో ఎక్కడ పేకాట ఆడితే 100 లేదా స్థానిక ఎస్ హెచ్ ఓ నెంబర్ 871 265 98 58 కు ఫోన్ చేసి తెలపాలని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ఆదివారం కోరారు. పేకాట పాడితే జిల్లా పోలీస్ కమిషనర్ నుండి కఠినమైన ఆదేశాలు ఉన్నాయని, పేకాట ఆడి ఇబ్బందులకు గురికావద్దని సూచించారు. చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పేకాట ఆడుతూ ఎవరైనా పట్టుబడితే రాజకీయ నాయకులు కల్పించుకోవద్దని ఎస్ ఎస్ ఓ సత్యనారాయణ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# రాజేంద్రపాలెం వినాయక ఆలయంలో చోరీ .

శనివారం రాత్రి హుండీ పగలగొట్టి నగదు అపహరణ.





**కొయ్యూరు: అల్లూరి జిల్లా అక్టోబర్ 19 అఖండభూమి న్యూస్:** రాజేంద్రపాలెం గ్రామంలోని ప్రముఖ శ్రీ వినాయక స్వామి ఆలయంలో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయం లోపల ఉన్న హుండీని పగలగొట్టి అందులోని నగదు అపహరించినట్లు స్థానికులు తెలిపారు..ఉదయం భక్తులు పూజలకు ఆలయానికి చేరుకున్నప్పుడు హుండీ తలుపు పగలి ఉండటం గమనించి ఆలయ నిర్వాహకులకు సమాచారం అందించారు వెంటనే గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో భక్తులు తీవ్ర అసహనానికి గురయ్యారు. దీనిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయలేదనిసమాచారం. ఆలయ నిర్వాహకులు ఫిర్యాదుఇచ్చే ఆలోచనలో ఉన్నారని, భక్తుల ఒత్తిడితో పోలీసులకు ఫిర్యాదు చేయాలని భావిస్తున్నారని తెలుస్తోంది.జరిగిన సంఘటనపై.స్థానికులు మాట్లాడుతూ, "దేవుడి మందిరం కూడా సురక్షితంగా లేకపోతే ప్రజల విశ్వాసం ఎక్కడ నిలుస్తుంది?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చోరీ చేసినవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.భక్తులు, గ్రామస్తులు భవిష్యత్తులో ఆలయ భద్రతా వ్యవస్థను పటిష్టం చేయాలని, రాత్రి పహారా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో భయాందోళన నెలకొంది.

# తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం కార్యనిర్వహాక అధ్యక్షులుగా బీర్ల ఎన్నిక....









**ఆలేరు అక్టోబర్ 19. (అఖండభూమి న్యూస్):** ఆదివారం నాడు హైదరాబాద్ లోని నాగోల్ లో గల బీరప్ప ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సమావేశం ఎగ్గే మల్లేశం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని కురుమల అభివృద్ధిపై సందేశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కురుమల అభివృద్ధి, సంక్షేమంపై చర్చించారు. అనంతరం జరిగిన అధ్యక్ష ఎన్నికలలో క్యామ మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కురుమ సంఘం కార్యనిర్వహక అధ్యక్షులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....

# వీధి రోడ్లు లేక విలవిలలాడుతున్న చింతూరు ప్రజానీకం

- నడవడానికి కూడా వీలు లేని విధి రోడ్లు..రోడ్ల నిర్మాణానికి వచ్చిన పంచాయితీ రాజ్ కి నిధులు ఏమైనట్టు...?
- తరతరాలుగా మారని చింతూరు వాసుల బ్రతుకులు..
- అమలుకు నోచుకోని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ అభివృద్ధి పనులు. అధికారులు విధుల్లోకి వచ్చి సుమారు 2 సంవత్సరాలు..
- అలా అలా ఉన్న రోడ్లకి తమ సొంత సాయం చేస్తూ మరమ్మతులు చేస్తూ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రజల మనస్సు గెలుచుకున్న మహనీయులు జమాల్ ఖాన్..
- రోడ్లు వెయ్యకపోతే వచ్చే ఎన్నికలను బహిష్కరిస్తాం అంటున్న చింతూరు బి సి కాలనీ వాసులు.









**చింతూరు డివిజన్ యర్రం కాశి. అక్టోబర్ 18 (అఖండ భూమి న్యూస్ ప్రత్యేక కథనం):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలో మారని కాలనీవాసుల బ్రతుకులు. తరాలు మారుతున్న సంవత్సరాలు గడుస్తున్న డివిజన్ కేంద్రమైన చింతూరు కాలనీల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఎటు చూసినా మురికి నీరు ఎటు చూసినా రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు కానరానీ పంచాయతీ కార్యనిర్వాహణలు.. ఇప్పటివరకు పట్టించుకోని ప్రభుత్వాలు.. ఈ దయనీయ పరిస్థితుల్లో ప్రజలు విసుగు చెంది కాలం గడుపుతున్నా ప్రజానీకం.ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఆశగా చింతూరు కాలనీ వాసులు ఆశగా చూడటం తప్ప అభివృద్ధికి నోచుకోకుండా పోయింది. ఇన్ని ప్రభుత్వాలు మరీనా కొత్తరోడ్లు పనులకు నోచుకోలేదు..గత ప్రభుత్వం హయాంలో ఒకసారి బి సి కాలనీ లో కొలతలు ఒకవైపు కొలిచి మరొకవైపు రోడ్లు వేశారు..మళ్ళీ ఇంకొక నాయకులు వచ్చి రోడ్లు వెయ్యనిదే విధుల్లోకి తిరిగను అని చెప్పి పట్టుదలతో రోడ్ల పనులు మొదలు పెడితే..మరొకళ్ళు వచ్చి ఎలక్షన్ కోడ్ అమలులో వున్నప్పుడు రోడ్లు ఎలా వేస్తారు అని ప్రశ్నించగా..అది కూడా ఆగిపోయింది.. ఇక అభివృద్ధి కి నోచుకోక పూర్తి సహనం కోల్పోయిన బి సి కాలనీ,ఎస్ టి కాలనీ వాసులు..ఈ ఎన్నికలను బహిష్కరించాలి అని కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇకనైనా సంబంధిత అధికారులు రాజకీయ నాయకులు స్పందించి వీధి రోడ్లని వేస్తారేమో చూడాలి..అయితే గుడ్డి కన్నా మెల్ల నయ్యం అన్నట్టు..పెద్ద మనసుతో చింతూరు మండల తెలుగుదేశం మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ తన ట్రస్ట్ ద్వారా రోడ్లు మరమ్మతులు చేస్తూ ప్రజల గుండెల్లో ఒక ఆశ కల్పిస్తున్నారు..గిరిజన ప్రాంతం అభివృద్ధి కోసం చింతూరు లో ఐ టి డి ఏ ని అంగరంగ వైభవంగా చింతూరు లో ప్రారంభించారు..అయితే ఇప్పటి వరకు కూడా ఏ ఒక్క ఉన్నత అధికారులు రోడ్లు వెపించలేకపోయారు..అని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం డివిజన్ కేంద్రం అయిన చింతూరు లో కాలనీ రోడ్లు వెయ్యాలి అని మండల కేంద్రంలోనే అభివృద్ధి నోచుకోకపోతే గ్రామాలలో ఎలా అభివృద్ధి జరుగుతోంది అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### తరరాలుగా ఇదే రోడ్లుపై నరకం చూస్తున్నాం...

**శెట్టి రాంబాబు.బి సి కాలనీ వాసి.**



ఎంతో మంది అధికారులకు రాజకీయ నాయకులకు విన్నవించుకున్నాం రోడ్లు వేయమని కానీ ఫలితం మాత్రం శూన్యం. అధికారులు మా వైపు చూసి కూడా సంవత్సరాలు గడుస్తుంది. చిన్నపిల్లలతో ముసలి వాళ్ళతో చింతూరు సెంటర్ కి వెళ్ళాలన్నా నరకప్రాయంగా ఉంది దయచేసి అధికారులు రాజకీయ నాయకులు మాకు రోడ్లు వేపించగలరు.

### ఈ రోడ్ల వల్ల అనారోగ్యబారిన పడుతున్నాం.మా ద్విచక్ర వాహనాలు పాడైపోతున్నాయి..

**పసుపులేటి సూరి బాబు**



ఈ రోడ్ల పై ఉన్న మురికి నీటి వల్ల దోమలు అధికంగా ఉంది అందరం రోగాల బారిన పడుతున్నాము.పెద్ద పెద్ద గుంతలు ఉండడం వలన మా బైక్స్ కూడా వారం రోజుల్లోనే షెడ్ కి వెళ్తున్నాయి.అందుకే మా యువకులం అందరం కలిసి ఈసారి రోడ్లు వెయ్యకపోతే ఎన్నికలు బహిష్కరించాలి అని నిర్ణయించుకున్నాము.

### ఇదిగో వేస్తాం అదిగో వేస్తాం అని కాలయపన చేస్తున్నారు

**కె.కృష్ణవేణి గృహిణి**



ఎలక్షన్ టైం లో వచ్చిన రాజకీయ నాయకులు కానీ అప్పుడప్పుడు మేము పంచాయితీ సచివాలయం వెళ్లినప్పుడు కానీ రోడ్ల గురించి డ్రైనేజీల గురించి అడగగా అదిగో వేస్తాం ఇదిగో వేస్తామని మమ్మల్ని యమారుస్తున్నారు. అధికారులు ఏసీ రూములు వదిలి మా వీధుల్లోకి వస్తే వాళ్లకు తెలుస్తుంది మేము పడే పాట్లు.. దుర్వాసన రోడ్డుపై చేరిన మురికి నీరు వల్ల ఎంత నరకం అనుభవిస్తున్నామో వాళ్ళకి ఏం తెలుసు..

### రోజు బురదలోనే నేను నా స్నేహితులు బడికి వెళ్తున్నాం..

**అయిదో తరగతి విద్యార్థి జె.రచిన్**



ఈ రోడ్ల వల్ల మేము బయట తిరగలేకపోతున్నాము..ఎన్నో సార్లు కాలు జారి బురద లో పడిపోతున్నాము..మాకు రోడ్లు వేస్తే హ్యాపీ గా ఉంటాము.



(ఫైల్ ఫోటో). చింతూరు విధి రోడ్లు మరమ్మతులు చేపిస్తున్న చింతూరు తెలుగుదేశం మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్..

# సిందూర్ నిలిపివేతపై సందేహాలెన్నో




పహల్గాం ఉగ్రదాడి తర్వాత.. ఆ ఉగ్రదాడికి కారణమైన, ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలను పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పే ఉద్దేశంతో ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజల్లో ఎన్నో ఆశలను రేకెత్తించింది. ఉగ్రవాదులందరినీ మట్టుబెడతారని, తద్వారా పహల్గాంలో అమరులైన అమాయక పర్యాటకుల ఆత్మ శాంతిస్తుందని, ఉగ్ర స్థావరాలకు అడ్డాగా మారిన పాకిస్థాన్ నుంచి ఆక్రమిత కశ్మీర్‌ను భారత్ స్వాధీనం చేసుకుంటుందని, తద్వారా భవిష్యత్తులో ఇక అక్కడి నుంచి ఉగ్రవాదుల చొరబాట్లు ఉండవని ప్రజలు భావించారు. సింధూ నది నీళ్లను ఆపివేసిన తర్వాత పాక్ కరువు కోరల్లో చిక్కుకొని కాళ్ల బేరానికి వస్తుందనే ప్రచారాలనూ దేశ ప్రజలు విశ్వసించారు. 1971లో బంగ్లా ఏర్పాటు చేసినట్టు బలుచిస్థాన్ ఏర్పాటువరకు మోదీ ప్రభుత్వం వెనుకడుగు వేయదని గాఢంగా నమ్మారు. దేశాన్నేలిన గత ప్రభుత్వాలు, పార్టీల చేతికానితనం వల్లే పాకిస్థాన్ రెచ్చిపోతుందని, నెహ్రూ తప్పిదం వల్లనే కశ్మీర్ సమస్య ఏర్పడిందని, ఇప్పుడు మోదీ పాక్‌కు బుద్ధి చెప్తాడని బీజేపీ ప్రచారం చేసింది. దానితో పాటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈసారి మోదీ కోసమైనా భారత్‌కు మద్దతు పలుకుతారని ప్రజలు నమ్మారు. అందుకే ఆపరేషన్ సిందూర్‌కు దేశ ప్రజలు మద్దతు తెలిపారు. ప్రతిపక్షాలు సైతం తమ రాజకీయ విభేదాలు, సైద్ధాంతిక వైరుధ్యాలను పక్కనబెట్టి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచాయి. వరల్డ్ బ్యాంక్ (ఐఎంఎఫ్) మన అభ్యంతరాన్ని పెడచెవిన పెట్టి పాక్‌కు అప్పు ఇవ్వడం ద్వారా ముందే సంకేతాలిచ్చింది. ఈ విషయంలో మోదీ ప్రభుత్వం దౌత్యపరంగా విఫలమైంది. ఇక ఆపరేషన్ సిందూ ర్ జరిగిన మూడు రోజులు ఇస్లామాబాద్, కరాచీ, లాహోర్, ఫైసలాబాద్, గుజర్న్‌వాలా, పెశావర్, క్వెట్టా, రావల్పిండి, సియాల్కోట్, సర్గోద, బహావల్‌పూర్ వంటి పాక్‌లోని ప్రధాన పట్టణాలు మన సైన్యం చేసిన దాడులతో అతలాకుతలమయ్యా యి. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, ఎయిర్ బేస్ లులంచ్ ప్యాడ్‌లు అన్ని ధ్వంసమయ్యాయి. మన దేశం ఇన్ని విజయాలు సాధించిన తర్వాత అమెరికా ఒత్తిడితో కాల్పుల విరమణకు ఒప్పుకోవడం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఏ శాంతి ఒప్పందం లేకుండా, ఉగ్రవాదులను అప్పగించకుండానే కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకున్నారో దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పాలి. పక్కలో బల్లెం లాంటి పాకిస్థాన్ పీక పిసికే ఒక సువర్ణావకాశాన్ని అమెరికా ఒత్తిడికి తలొగ్గి మాత్రమే వదులుకున్నామా? అనేది దేశ ప్రజల ముం దున్న అతిపెద్ద ప్రశ్న. 1971లో కూడా పాకిస్థాన్‌కు మద్దతుగా దాడి చేస్తామని అమెరికా బెదిరించింది. ఆ బెదరింపులను లెక్కచేయని ఇందిరా గాంధీ పాకిస్థాన్‌ను రెండు ముక్కలు చేయడాన్ని జనం ఇప్పుడు గుర్తు కు తెచ్చుకుంటున్నారు. ఈ కాల్పుల విరమ ణ కూడా మన దేశ ప్రధాని కాకుండా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో ప్రకటించడం యావత్ దేశానికే అవమానకరంగా ఉన్నది. ఆధునిక యుగంలో యుద్ధం ఎలా ఉన్నా దౌత్యనీతి, రాజనీతి ద్వారా మాత్రమే శత్రువును మన కాళ్ల దగ్గరికి తీసుకురాగలమని, ప్రజలను మతపరమైన భావోద్వేగాల కు గురిచేసి ఓట్లు దండుకున్నంత సులువుగా ప్రపంచ దేశాలు మనకు అండగా ఉంచుకోలేమని గుర్తెరగాలి. అంతేకాకుండా అమెరికా లాంటి దేశాలు తమ దేశ ప్రయోజనాలు, వ్యాపార ప్రయోజనాలకే పెద్దపీఠ వేస్తాయి కానీ, ఆలింగనాలకు మిత్రులైపోయి మనకు సహకరిస్తాయనుకోవడం అవివేకమే అవుతుంది. చరిత్రలో మనకంటే ముందు దేశా న్నేలిన ప్రధానులు, ప్రభుత్వాలు కూడా అప్పటి కాలమాన, దేశ అంతర్గత, అంతర్జాతీయ పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకున్నారు తప్ప బీజేపీ ప్రచారం చేసినట్టు వారికి ధైర్యం లేక కాదు, రాజనీతిజ్ఞత తెలువక కాదు. గత ప్రభుత్వాలను నిందించడం సులువే కానీ, ప్రభుత్వంలో ఉండి సంక్షోభాలు ఏర్పడినప్పుడు దేశాన్ని విజయం వైపు నడిపించడం అంత సులువు కాదన్న విషయాన్ని బీజేపీ నాయకులు, శ్రేణులు ఇకనైనా గమనించాలి. ఆపరేషన్ సిందూర్ విషయంలో అమెరికా జోక్యానికి అవకాశం ఇచ్చి మన దేశ అంతర్గత సమస్య అయిన కశ్మీర్ విషయంలో ఇతర దేశాలకు అవకాశం ఇచ్చినట్టయింది.

# రణ విరమణ ఎందుకు?



'ఒక్క సుముహూర్తాన ఉప్పొంగి భరతోర్వి' అన్నట్టుగా దేశం యావత్తు ఒకే మహదావేశమై పేనుకొని, మన సైన్యం శత్రు నిర్మూలనానికి సమస్త శస్త్రాస్త్రాలతో సమరోత్సాహంతో పూనుకొని అప్రతిహతంగా సాగిపోతుంటే హఠాత్తుగా విరమణ ఏమిటి? అమెరికా మధ్యవర్తిత్వమా? కాల్పుల విరమ ణా? తెల్లవార్లూ జరిపిన మధ్యవర్తిత్వంలో ఉభయపక్షాలు ఒప్పుకున్నాయట. ఇదీ అధ్యక్షుడు ట్రంప్ సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించిన మాట. ఈ మాట జాతి యావత్తునూ అవాక్కయ్యేలా చేసింది. ఇంతకూ కాల్పుల విరమణకు భారత్ ఎందుకు అంగీరించింది? దేశ ప్రజల్లో తీవ్ర తర్జన భర్జన. పహల్గాం ఉగ్ర ఘాతుకంతో సహనాన్ని కోల్పోయి న దేశం 'సమరమే' అని గర్జించింది. నేలరాలిన సిందూరం సాక్షిగా సైన్యం తుపానులా చెలరేగి శత్రు శిబిరాలను నిర్జించింది. ఇదొక చరిత్రాత్మకమైన సం దర్భం. భారత్ చర్యకు ఇంతకన్నా సానుకూల స్పం దన మరెన్నడూ రాదు. ఏ దేశమైనా తనకు పైచేయి గా ఉన్న తరుణంలో రణ విరమణకు సిద్ధమవుతుందా? అనేది దేశ ప్రజలను వేధిస్తున్న ఒక మహా ప్రశ్న. దేశమంతా ఒక్కతాటి మీదికి వచ్చి ఉన్మాదులను దునుమాడాలని, మరోసారి ఉగ్రవాదం తలెత్తకుండా కూకటివేళ్లతో సహా పెకిలించి వెయ్యమని ఆదేశించింది, ఆకాంక్షించింది. అదే సమయంలో శత్రుదేశమైన పాకిస్థాన్ కవ్వింపు కారణంగా సరిహద్దుల్లో ఘర్షణలు జరుగుతున్నాయి. ఇందులో ఒకదానిని మరొక దానినుంచి వేరుచేసి చూడటం సాధ్యం కాదనే ప్రజలు భావిస్తున్నారు. కకావికలమైపోయి శత్రువు అటూ ఇటూ పరుగులు తీస్తున్న సమయం ఇది. ఇంతకూ శత్రువులో పరివర్తన వచ్చిందా? మళ్లీ తన గడ్డ మీద ఉగ్రమూకలను పెంచిపోషించబోనని ఒప్పుకొన్నదా? తను చేసిన తప్పులకు అడ్డంగా దొరికిపోయినా శత్రువులో మార్పు రాలేదు. పైగా ఆ ధోరణి వీడను అని చాటి చెప్తున్న సందర్భం. అందుకు భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాక్ సైనికాధికారులు హాజరుకావడమే ఒక పెద్ద నిదర్శనం. శత్రువు మారలేదు. కథ కంచికి చేరలేదు. కానీ, ఇంతలో కాల్పుల విరమణా? అసలు ఈ అమెరికా మధ్యవర్తిత్వం అనేది ఎక్కడినుంచి వచ్చింది? సైన్యానికి చర్యలు తీసుకోవడంలో స్వేచ్ఛ ఇచ్చినట్టుగా కేంద్రం పదే పదే ప్రకటించిం ది. ఇప్పుడు సైనిక చర్య లక్ష్యసాధన దిశగా దూసుకుపోతుంటే హఠాత్తుగా కాల్పుల విరమణ అంటూ దానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఏమొచ్చిం ది? ఇలాంటి సందర్భాల్లో ఇజ్రాయెల్ లాంటి మరే ఇతర దేశమైనా ఇందుకు ఒప్పుకొంటుందా? అనేది ఆలోచించాల్సిన విషయం. పైచేయి సాధించడానికి అవకాశం వచ్చిన ప్రతీసారి ఏదోరకంగా బయటి శక్తులు అడ్డుపడి కాల్పుల విరమణో, మరోటో తెరమీదికి తెచ్చి మొత్తం వ్యవహారాన్ని ఒక కొలిక్కి రాకుండా మురగబెడుతున్నాయనే విసుగు దేశంలో ఎప్పటినుంచో ఉన్నది. ఈసారి మరీ దారుణం ఏమిటంటే ట్రంప్ మనకు 'కామన్ సెన్స్' ఉందని కితాబిచ్చి మరీ భారత్, పాక్‌లను ఒకే గాటన కట్టడం! ప్రస్తుతం సైనికాధికారుల (డీజీఎంవో) స్థాయిలో కాల్పుల విరమణకు సంబంధించిన విధివిధానాల గురించిన చర్చలు జరుగుతున్నట్టుగా వార్తలు వెలుగుతున్నాయి. ఇవి సైనిక కార్యాచరణకే పరిమితం. కానీ, రాజకీయ లక్ష్యం అనేది ఒకటి ఉంటుంది. అంటే, ఈ సైనిక చర్య ప్రారంభించడానికి వెనుక గల భారతదేశపు ఆకాంక్ష మాటేమిటనేది ఎవరూ మరిచిపోరాదు. నిజమే, కశ్మీర్ అనేది దీర్ఘకాలికమైన వ్యవహారమే. కానీ, ఆపరేషన్ సిందూర్‌కు తక్షణ కారణం పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలు పన్నిన పహల్గాం కుట్రే కదా! అవి మొత్తంగా ధ్వంసమైనట్టుగా, అదే సమయంలో పాకిస్థాన్ ఇంకెప్పుడూ ఉగ్రవాదులను పెంచి పోషించబోనని హామీ ఇచ్చినట్టుగా ఎక్కడైనా సూచనలు కనిపించాయా అంటే అవేమీ లేవు. ఇవాళ భారత ప్రజల మనసులను వేధిస్తున్న సంగతి ఇదే. కేంద్ర ప్రభుత్వం అమెరికా మధ్యవర్తిగా వచ్చినంత మాత్రాన ఎందుకు ఒప్పుకోవాలి? తనకున్న పైచేయి పరిస్థితిని ఎందుకు వదులుకోవాలి? అనేది ఇక్కడ కీలక విషయంగా నిలిచింది. భారత్‌లో సైన్యాన్ని నడిపించేది ఎప్పటికైనా పౌర నాయకత్వమే. కాకపోతే ఆ పౌర నాయకత్వం సైన్యాన్ని ప్రయోగించినందుకు ఆశించిన ఫలితాన్ని పొందిందా? చరిత్రలో ఇలాంటి అవకాశాలు కొన్నిసార్లే లభిస్తాయి. వాటిని ఎలా అందిపుచ్చుకున్నామనేది నాయకత్వ ప్రతిభకు గీటురాయి గా ఉంటుంది. ఈ నేపథ్యంలో కనీసం పాక్ నుంచి విస్పష్టమైన హామీలైనా పొందామా అనేది ప్రస్తుత నేపథ్యంలో ప్రశ్నార్థకమైపోయింది.

'ఒక్క సుముహూర్తాన ఉప్పొంగి భరతోర్వి' అన్నట్టుగా దేశం యావత్తు ఒకే మహదావేశమై పేనుకొని, మన సైన్యం శత్రు నిర్మూలనానికి సమస్త శస్త్రాస్త్రాలతో సమరోత్సాహంతో పూనుకొని అప్రతిహతంగా సాగిపోతుంటే హఠాత్తుగా విరమణ ఏమిటి? అమెరికా మధ్యవర్తిత్వమా? కాల్పుల విరమ ణా? తెల్లవార్లూ జరిపిన మధ్యవర్తిత్వంలో ఉభయపక్షాలు ఒప్పుకున్నాయట. ఇదీ అధ్యక్షుడు ట్రంప్ సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించిన మాట. ఈ మాట జాతి యావత్తునూ అవాక్కయ్యేలా చేసింది. ఇంతకూ కాల్పుల విరమణకు భారత్ ఎందుకు అంగీరించింది? దేశ ప్రజల్లో తీవ్ర తర్జన భర్జన. పహల్గాం ఉగ్ర ఘాతుకంతో సహనాన్ని కోల్పోయి న దేశం 'సమరమే' అని గర్జించింది. నేలరాలిన సిందూరం సాక్షిగా సైన్యం తుపానులా చెలరేగి శత్రు శిబిరాలను నిర్జించింది. ఇదొక చరిత్రాత్మకమైన సం దర్భం. భారత్ చర్యకు ఇంతకన్నా సానుకూల స్పం దన మరెన్నడూ రాదు. ఏ దేశమైనా తనకు పైచేయి గా ఉన్న తరుణంలో రణ విరమణకు సిద్ధమవుతుందా? అనేది దేశ ప్రజలను వేధిస్తున్న ఒక మహా ప్రశ్న. దేశమంతా ఒక్కతాటి మీదికి వచ్చి ఉన్మాదులను దునుమాడాలని, మరోసారి ఉగ్రవాదం తలెత్తకుండా కూకటివేళ్లతో సహా పెకిలించి వెయ్యమని ఆదేశించింది, ఆకాంక్షించింది. అదే సమయంలో శత్రుదేశమైన పాకిస్థాన్ కవ్వింపు కారణంగా సరిహద్దుల్లో ఘర్షణలు జరుగుతున్నాయ్ని

# దీర్ఘకాలిక భాషా విధానం కావాలె



తెలుగు మన మాతృభాష. అయినా, ఇతర భాషలకు దక్కే గౌరవం మన మాతృభాషకు దక్కడం లేదని తెలంగాణ హైకోర్టు జడ్జి ఒకరు ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా వారు తమిళంలోనే మాట్లాడుతారు. కానీ, ఇక్కడేమో ఆంగ్లంలో మాట్లాడినవారికే ఎక్కువ గౌరవం ఇస్తారు. ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్–1 పరీక్ష రాసినవారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలి. తెలుగు మూల్యాంకనం చేసేవారి ప్రావీణ్యం, ప్రాతిపదిక ఏమిటో చెప్పాలని టీజీపీఎస్సీని ఈ సందర్భంగా ఆదేశించారు. భాష బోధనలో పిల్లలు సాహిత్య, సామాజిక, సాంఘిక, నైతిక విలువలు, చక్కటి సంభాషణా నైపుణ్యం, సమాచార లేఖనా నైపుణ్యం అలవడుతాయి. మాతృభాష బోధనలో అర్థవంతమైన నైపుణ్యం, సృజనాత్మకత, ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసం, దేశభక్తి వంటివి అలవడుతాయి. మాతృభాష నైపుణ్యం, ఇతర భాషల విధానం పట్ల ప్రజలు, ప్రభుత్వాల తీరుకు గ్రూప్–1 సంఘటన ఒక నిదర్శనం. భావ, జ్ఞాన ప్రసారానికి భాష వాహికగా ఉంటుంది. ఒక జాతి మనుగడ భాషపైనే ఉంటుంది. ప్రజల వ్యవహారంలో, విద్య ద్వారా భాష ప్రధానంగా కాపాడబడుతుంది. ప్రజల భాష ముఖ్యంగా వారి జీవన వ్యవహారంలో, సంస్కృతి, నాగరికత, వారి నిత్య కార్యకలాపాలు, విజ్ఞాన, సారస్వతం, కళల్లో నిక్షిప్తమై ఉంటుంది. దీన్ని వారసత్వంగా తర్వాతి తరానికి అందజేయబడుతుంది. మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దేది విద్య. అలాంటి విద్యకు భాష జ్ఞాన వాహకంగానే పరిమితం కాదు, సృజనకు తోడ్పడే అతి ముఖ్యమైన సాధనం. ప్రహ్లాదుడు 'సారమెల్ల చదివితి తండ్రీ' అన్నట్టుగా మాతృభాషలో విద్యను అభ్యసించడం ద్వారా జ్ఞాన సముపార్జనతో పాటుగా అర్థవంతమైన అభ్యసన సాధ్యమవుతుంది. ప్రాచీన కాలం నుంచి ఇప్పటివరకు ప్రజల భాషకు తగిన గౌరవం లభించడం లేదు. భాష బహిరంగమైన విద్య ఒకప్పుడు రహస్యంగా దాచిపెట్టబడింది. ఆధునిక కాలంలో విద్య అందరికీ లభించే సమయానికి ప్రపంచ భాషలు మనుషుల మధ్య అనేక అంతరాలను సృష్టిస్తున్నాయి. మరీ ముఖ్యంగా గత అర్ధ శతాబ్దంలో తీవ్ర మార్పులు వచ్చాయి. డెబ్బయ్యవ దశకం వరకు ఉర్దూ మాధ్యమంలో చదువు కొనసాగింది. తర్వాత తెలుగు మాధ్యమ పాఠశాలలు వచ్చాయి. 2012 తర్వాత ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ మోడల్ స్కూళ్లతో ప్రభుత్వం విద్యను పరిచయం చేసింది. ఇప్పుడు దాదాపుగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఆంగ్ల మాధ్యమంలోనే ఉన్నాయి. అంటే, ఒక తరం చదివిన చదువు తర్వాతి తరానికి ఉపయోగపడటం లేదు. ఇది ప్రభుత్వాలు తీవ్రంగా ఆలోచించాల్సిన విషయం. దీర్ఘకాలిక ప్రణాళిక కలిగిన విద్యాప్రణాళిక సమాజానికి శ్రేయస్కరంగా ఉంటుంది. ఆంగ్ల మాధ్యమం లేదా ఇతర భాషలను నేర్చుకోవడమనేది ఐచ్ఛికంగా ఉన్నప్పటికీ.. విద్య, ఉపాధి, సామాజిక గౌరవం మూలంగా ప్రజలు మాతృభాషకు గౌరవం ఇవ్వడం లేదు. ఇది దీర్ఘకాలికంగా సమాజాన్ని గుణాత్మక దోషం వైపు నడిపించే అంశంగా పరిగణించాలి. ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగడమే వివేకం అంటారు. తెలుగు భాష పరిస్థితి ఇప్పుడు అధోగతికి చేరుతుందన్నది భాషావేత్తల ఆందోళన. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా జరిగాయి. ప్రథమ భాషగా 12వ తరగతి వరకు తెలుగును తప్పనిసరి చేయాలనుకున్నా వివిధ కారణాల వల్ల 10వ తరగతి వరకు మాత్రమే పరిమితం చేస్తూ పాలనాపర నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ విద్యలో ద్వితీయ భాషగా తెలుగు స్థానంలో సంస్కృత భాష ప్రవేశపెట్టడం గురించి భాషావేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడం జరిగింది. వారి ఆవేదన, ప్రజల ఆవేదన అర్థవంతమైనది. భావి సమాజానికి విద్య ఒక్కటే చాలదు. విలువలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, విలువలు గల సమాజ నిర్మాణానికి మాతృభాష అభ్యసనం తప్పనిసరి. ఇక్కడ సమాజం ఆలోచించాల్సింది ఉంది. ఎలాగూ విద్య మాధ్యమం ఆంగ్లభాషలోనే ఉన్నది. మాతృభాష ఒక విషయంగా కూడా చదవకపోతే వారు ఆత్మవిశ్వాసంతో ఎలా జీవించగలుగుతారు. భావ వ్యక్తీకరణ ఎలా చేయగలుగుతారు. సమాజంలోని సంక్లిష్టతలను, జీవిత సవాళ్లను ఎలా ఎదుర్కొంటారో ఆలోచించాలి. ఇంటర్మీడియట్ స్థాయిలో పిల్లలు కౌమార దశలో ఉంటారు. వారికి మాతృభాష తెలుగు తప్పనిసరి. భారతదేశంలో 2001 జనాభా లెక్కల ప్రకారం '14,130' మంది సంస్కృతం మాట్లాడుతున్నారు. భారతదేశంలో సంస్కృత భాష సాహిత్యపరంగా నిద్రాణమై ఉన్నది. ప్రజల వాడుక పరంగా మృత భాషగా ఉన్నది. మెకాలే మినిట్ ఆన్ ఎడ్యుకేషన్ కీలక విద్యాపత్రంతో భారతదేశంలో ఆంగ్లేయ విద్యా విధానాన్ని అమలు చేయడంతో ఆంగ్ల విద్యా బోధనకు పునాది, సంస్కృత భాషకు సమాధి కట్టబడింది. వలస పాలనలో పరిపాలనా భాషగా ఆంగ్లం ప్రోత్సహించబడింది. అప్పటివరకు భారతీయ విద్యాబోధనలో ఉన్న సంస్కృతం, అరబిక్, పర్షియన్ భాషలు కనుమరుగయ్యాయి. తెలుగు భాషకకు సంస్కృత భాషతో సమానమైన ప్రాచీన హోదా గుర్తింపు, రాజ్యాంగ గుర్తింపు ఉన్నది. ఆధునిక, సాంకేతిక ఉపకరణాలన్నీ చక్కగా తెలుగును ధరించాయి. కృత్రిమమేధ సైతం తెలుగు భాషను చక్కగా అర్థం చేసుకుంటున్నది. మారగలిగే స్వభావవం ఉన్న భాష ఎప్పటికీ నిలబడగలుగుతుంది. సులువుగా వ్యాప్తిచెందుతుంది. ఆధాన ప్రధానాలతో తెలుగు భాష చక్కగా విస్తరించి, 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో అధిక జనాభా మాట్లాడే భాషల్లో హిందీ, బెంగాలీ తర్వాత 2వ స్థానంలో ఉన్నది. తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ విద్యను అందించడానికి ఇంటర్మీడియట్ బోర్డును 1971లో స్థాపించారు. విద్యార్థులకు ప్రథమ భాషగా ఆంగ్లం, ద్వితీయ భాషగా తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్, ఫ్రెంచ్, తమిళం, కన్నడ, ఒరియా, మరాఠీ.. తృతీయ భాషగా ఆప్షనల్ సబ్జెక్ట్స్ ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే తెలంగాణలో తెలుగు ద్వితీయ భాషగా, ఆప్షనల్ భాషగా విద్యార్థులు ఎంపిక చేసుకోవడమేమిటని చాలాకాలంగా విద్యావేత్తలు, మాతృ భాషాభిమాన సంస్థలు, వ్యక్తులు ఆందోళనను




# వెంకీమామ పర్ఫెక్ట్ పండగ సినిమా..!

సూపర్ స్టార్ మహేష్ బాబు సోషల్ మీడియా వేదికగా 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేసి చిత్ర బృందానికి బెస్ట్ విషెస్ అందజేశారు. విక్టరీ వెంకటేష్, డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వస్తోన్న హ్యాట్రిక్ మూవీ "సంక్రాంతికి వస్తున్నాం". దిల్ రాజు ప్రొడక్షన్ లో రూపొందిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవలే రిలీజ్ చేసిన ప్రమోషనల కంటెంట్ కు అనూహ్య స్పందన లభించింది. ఇప్పటివరకు విడుదలైన మూడు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ఈ మధ్య కాలంలో ఎక్కడ చూసినా ఈ పాటలే వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రమోషన్స్ లో భాగంగా సోమవారం సాయంత్రం థియేట్రికల్ ట్రైలర్ ను ఆవిష్కరించారు. సూపర్ స్టార్ మహేష్ బాబు సోషల్ మీడియా వేదికగా 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేసి చిత్ర బృందానికి బెస్ట్ విషెస్ అందజేశారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ 'ఎక్స్' లో పోస్ట్ చేస్తూ "చూస్తుంటే ఖచ్చితంగా హిట్ అయ్యేలా ఉంది. మా పెద్దోడు వెంకటేష్, నా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కలిసి చేసిన ఈ మూవీ ట్రైలర్ లాంచ్ చేయడం ఆనందంగా ఉంది. మీ ఇద్దరికీ హ్యాట్రిక్ విజయం సాధించాలని, మొత్తం టీంకు ఈ సంక్రాంతి మెమరబుల్ గా ఉండాలని కోరుకుంటున్నాను. జనవరి 14న సినిమా కోసం ఎదురు చూస్తున్నాను" అని పేర్కొన్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' ట్రైలర్ లోకి వెళ్తే, కథంతా అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి శ్రీనివాస్ అవసరాల కిడ్నాప్ చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. ఈ విషయం బయటకు తెలిస్తే అర నిమిషంలో ప్రభుత్వం కూలిపోయే ప్రమాదం ఉందని అంటున్న నరేష్ వీకే.. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి, ప్రభుత్వం కోసం పనిచేసేవాడు ఒక్కడు కావాలి అని అంటుండగా, ఎక్స్ కాప్ గా వెంకటేష్ ను చూపించారు. పర్ఫెక్ట్ ఫ్యామిలీ మ్యాన్ అయిన వెంకీ తన ఎక్స్ లెంట్ వైఫ్ (ఐశ్వర్య రాజేష్) తో ఆనందకరమైన జీవితాన్ని గడుపుతున్నాడు. అయితే తమ అన్యోన్యమైన దాంపత్యానికి ద్రిష్టి పెట్టేవారే లేరని అనుకుంటుండగా.. వారి లైఫ్ లోకి వెంకటేష్ ఎక్స్ గర్ల్ ఫ్రెండ్, ప్రస్తుతం పోలీసుగా ఉన్న మీను (మీనాక్షి చౌదరి) ఎంట్రీ ఇచ్చింది. కిడ్నాప్ కేసును పరిష్కరించడంలో సహాయం కోరుతూ వెంకీ ఫ్యామిలీకి మీనాక్షి ఎంటర్ అయిన తర్వాత, వారి ప్రశాంతమైన జీవితం చెదిరిపోతుంది. మీ ఆయన మీద ఎలాంటి ఫీలింగ్ లేదని మీను చెప్పినా, భాగ్యం మనసులో ఎక్కడో చిన్న అనుమానం మొదలవుతుంది. అందుకే ఈ ఆపరేషన్ లో తన భర్తతో పాటుగా వెళ్లాలని భాగ్యం నిర్ణయించుకుంది. ఎక్స్ కాప్, ఎక్స్ లెంట్ వైఫ్, ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ కలిసి మిషన్ చేపట్టిన తర్వాత అసలైన ఛాలెంజ్ ఎదురైనట్లు ట్రైలర్ లో చూపించారు. అక్కడి నుంచి ఈ ట్రయాంగిల్ క్రైమ్ స్టోరీ ఆద్యంతం ఆసక్తికరంగా ఆకట్టునేలా సాగింది. టాలీవుడ్ లో అపజయం ఎరుగని దర్శకుడుగా పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి.. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో సరికొత్త జోనర్ లో తనకు కలిసొచ్చిన కామెడీని పండించే ప్రయత్నం చేసారు. ఒక రెగ్యులర్ ఎంటర్‌టైనర్ లా కాకుండా, ఈసారి పూర్తి భిన్నమైన ఫ్రెష్ కంటెంట్ తో వస్తున్నారని హింట్ ఇచ్చారు. ట్రైలర్‌లో సూచించినట్లుగా సినిమాలో ఎన్నో ట్విస్టులు, థ్రిల్స్, యాక్షన్, డ్రామా ఉండబోతున్నాయని తెలుస్తోంది. వెంకటేష్ ఎప్పటిలాగే తనకు అలవాటైన పాత్రలో అద్భుతమైన నటన కనబరిచారు. కామెడీ, ఫ్యామిలీ డైనమిక్స్, హై-ఆక్టేన్ యాక్షన్ సీన్స్ లో అవలీలగా నటించారు. ముఖ్యంగా భార్య, మాజీ ప్రేయసి మధ్య నలిగిపోయే సన్నివేశాలు కడుపుబ్బా నవ్విస్తాయి. "ప్రతి సినిమా రిలీజ్ కు ముందు ఒక టీజర్ ఉన్నట్లు, ప్రతీ మగాడికి పెళ్ళికి ముందు ఒక లవర్ ఉంటుంది. ఇట్స్ నేచురల్" అని వెంకీ చెప్పే డైలాగ్, చివర్లో దయచేసి పెళ్ళాలకు ఫ్లాష్ బ్యాక్ లో లవ్ స్టోరీని చెప్పకండి అంటూ తనదైన శైలిలో ఏడుస్తూ చెప్పే సీన్ హైలెట్ గా నిలిచాయి. ఇక ఆదర్శవంతమైన భార్యగా, కాస్త ఇన్నోసెంట్ హౌస్ వైఫ్ పాత్రలో ఐశ్వర్య రాజేష్ ఆకట్టుకుంది. వెంకటేష్ మాజీ ప్రియురాలుగా, దృఢనిశ్చయం కలిగిన పోలీసుగా మీనాక్షి చౌదరి కనిపించింది. ట్రైలర్ కు కాస్త గ్లామర్ ను జోడించింది. 'ప్రెస్ మీట్ పెట్టి పెంట పెంట చేస్తా' 'హిస్టరీలో వీడు ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ తో వచ్చిన ప్రతీసారి విక్టరీ' అంటూ 'యానిమల్' ఫేమ్ ఉపేంద్ర లిమాయే తన సొంత వాయిస్ తో చెప్పిన డైలాగ్స్ అలరిస్తాయి. వీటీ గణేష్, సాయి కుమార్, పృథ్వీరాజ్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి తదితరులు ఇతర పాత్రల్లో కనిపించారు. ఓవరాల్ గా ఫన్, యాక్షన్, సస్పెన్స్, ఫ్యామిలీ డ్రామా కలబోసిన 'సంక్రాంతికి వస్తున్నాం' ట్రైలర్ విశేషంగా ఆకట్టుకుంటోంది. సాంకేతిక పరంగా విజువల్స్ చాలా క్వాలిటీగా ఉన్నాయి. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ, భీమ్స్ సిసిరోలియో బ్యాగ్రౌండ్ స్కోర్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణ విలువలు బాగున్నాయి. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్నినిర్మిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ గా, తమ్మిరాజు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ స్క్రీన్‌ప్లే అందించారు. సంక్రాంతికి హాయిగా ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా, పర్ఫెక్ట్ పండుగ సినిమాగా రెడీ అయిన 'సంక్రాంతికి వస్తున్నాం' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి విజయాన్ని సాధిస్తుందో చూడాలి.



# బాలయ్య - వెంకీ - చరణ్.. ఇది రెండోసారి!

రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' మూవీ జనవరి 10న థియేటర్స్ లోకి వస్తోంది. బాలకృష్ణ జనవరి 12న 'డాకు మహారాజ్' తో రాబోతున్నారు. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో విక్టరీ వెంకటేష్ థియేటర్స్ లోకి వస్తున్నారు. ఈ సంక్రాంతికి 'గేమ్ చేంజర్' మూవీ తో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, 'డాకు మహారాజ్' చిత్రంతో నందమూరి బాలకృష్ణ, 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో విక్టరీ వెంకటేష్ ప్రేక్షకుల ముందుకొచ్చి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ మూడు సినిమాలపైన అంచనాలు భారీగానే ఉన్నాయి. 'గేమ్ చేంజర్' ట్రైలర్ రిలీజ్ తర్వాత హైప్ పెరిగింది. 'డాకు మహారాజ్' వైబ్ కూడా పాజిటివ్ గానే నడుస్తోంది. ఇక 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా ఫెస్టివల్ మూడ్ ని ఇప్పటికే తీసుకొచ్చేసింది. వీటిలో ఏ సినిమా ప్రేక్షకులని ఎక్కువగా ఎట్రాక్ట్ చేస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే 2019లో కూడా ఇదే హీరోలు బాక్సాఫీస్ దగ్గర పోటీ పడ్డారు. 'ఆర్ఆర్ఆర్' కి ముందు రామ్ చరణ్ బోయపాటి దర్శకత్వంలో 'వినయ విధేయ రామా' సినిమా చేశారు. ఈ సినిమా జనవరి 11న థియేటర్స్ లో రిలీజ్ అయ్యింది. ఇక బాలయ్య 'కథానాయకుడు' సినిమాతో జనవరి 9న ప్రేక్షకుల ముందుకి వచ్చాడు. అలాగే విక్టరీ వెంకటేష్ అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కిన 'ఎఫ్ 2' మూవీ జనవరి 12 న రిలీజ్ అయ్యింది. ఈ మూడింటిలో 'ఎఫ్ 2' సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకొని బాక్సాఫీస్ విన్నర్ గా నిలిచింది. మిగిలిన సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. ఈ ఏడాది ఈ ముగ్గురు హీరోలు మరోసారి బాక్సాఫీస్ దగ్గర పోటీ పడుతున్నారు. రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' మూవీ జనవరి 10న థియేటర్స్ లోకి వస్తోంది. బాలకృష్ణ జనవరి 12న 'డాకు మహారాజ్' తో రాబోతున్నారు. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో విక్టరీ వెంకటేష్ థియేటర్స్ లోకి వస్తున్నారు. ఈ మూడు సినిమాలలో రెండింటిని దిల్ రాజు నిర్మించారు. ఇక 'డాకు మహారాజ్' సినిమా నైజాం రైట్స్ ని దిల్ రాజు దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో దిల్ రాజుకి ఈ మూడు సినిమాల సక్సెస్ లు చాలా అవసరం అని చెప్పాలి. మరి వీటిలో ఏది ఈ ఏడాది బాక్సాఫీస్ విన్నర్ గా నిలుస్తుందనేది ఆసక్తికరంగా మారింది. రామ్ చరణ్ 'ఆర్ఆర్ఆర్' లాంటి సక్సెస్ తర్వాత పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్ స్టామినా ఎంత ఉందనేది 'గేమ్ చేంజర్' చిత్రంతో ప్రూవ్ చేసుకోబోతున్నాడు. హ్యాట్రిక్ హిట్స్ తో జోరు మీద ఉన్న బాలయ్య 'డాకు మహారాజ్' తో తన బ్రాండ్ ఇమేజ్ ని మరింత పెంచుకోవాలని అనుకుంటున్నారు. 'ఎఫ్2', 'ఎఫ్3'లతో రెండు హిట్స్ అందుకున్న వెంకటేష్ అనిల్ రావిపూడి కాంబోలో వస్తోన్న ఈ చిత్రంతో హ్యాట్రిక్ సక్సెస్ ని అందుకోవాలని భావిస్తున్నారు. మరి వీటిలో ఆడియన్స్ పట్టం కట్టేది దేనికో చూడాలి.

# కింగ్‌స్టన్.. సముద్ర రహస్యాలతో రాబోతున్న జీవి ప్రకాష్

ఈ చిత్రంలో జివి ప్రకాష్ కుమార్ ఒక ప్రత్యేక ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. ఆయన తన 25వ చిత్రాన్ని కథానాయకుడిగా చేస్తూ, నిర్మాతగానూ మారడం విశేషం. తమిళ సినీ పరిశ్రమలో సంగీత దర్శకుడిగా పేరు పొందిన జివి ప్రకాష్ కుమార్, ఇప్పుడు హీరోగా విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. లేటెస్ట్ గా అతను నటిస్తున్న 'కింగ్‌స్టన్' ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. ఈ పోస్టర్‌ను ప్రముఖ నటుడు శివకార్తికేయన్ విడుదల చేయడంతో సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఫస్ట్ లుక్‌లో జివి ప్రకాష్ ఓ బోట్ పై నిలబడి, చేతిలో దీపం పట్టుకుని కనిపిస్తున్న దృశ్యం సినిమాకు సంబంధించిన విభిన్నతను హైలైట్ చేస్తోంది. 'కింగ్‌స్టన్' చిత్రానికి కమల్ ప్రకాష్ దర్శకత్వం వహిస్తున్నారు. సముద్ర నేపథ్యంలోని ఈ హారర్ అడ్వెంచర్ జానర్‌లో సాగే కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతి కలిగించనుందని మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. జివి ప్రకాష్ సరసన దివ్య భారతీ కథానాయికగా నటిస్తుండగా, 'మెర్కు తొడర్చి మలై' ఫేమ్ ఆంటోని, చేతన్, కుమారవెల్, సాబు మోహన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా విజువల్స్‌ను గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రఫీ ద్వారా తెరపైకి తీసుకురానున్నారు. జివి ప్రకాష్ స్వయంగా సంగీతం అందించడం ఈ చిత్రానికి అదనపు ఆకర్షణగా నిలుస్తుంది. భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్, ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంభాషణలు ధివేక్ అందించగా, సాంకేతిక విభాగాల్లో కూడా అత్యుత్తమ నిపుణులు పని చేస్తున్నారు. ఈ చిత్రంలో జివి ప్రకాష్ కుమార్ ఒక ప్రత్యేక ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. ఆయన తన 25వ చిత్రాన్ని కథానాయకుడిగా చేస్తూ, నిర్మాతగానూ మారడం విశేషం. ఆయన తన పారలల్ యూనివర్స్ పిక్చర్స్ బ్యానర్ కింద ఈ సినిమా నిర్మిస్తున్నారు. సముద్రం నేపథ్యంలో సాగే కథతో వస్తున్న ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కింగ్‌స్టన్ సినిమాకు సంబంధించిన టీజర్‌ను జనవరి 9న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ టీజర్ సినిమాపై ఆసక్తిని మరింతగా పెంచే అవకాశం ఉంది. ఈ సినిమాను రూపొందించడంలో ప్రొడక్షన్ హౌస్ జీ స్టూడియోస్ ఇచ్చిన మద్దతు సినిమాకు మరింత బూస్ట్ ఇవ్వనున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. జివి ప్రకాష్‌తో పాటు డైరెక్టర్ కమల్ ప్రకాష్ చేసిన కృషి తప్పకుండా ఈ సినిమాను భారీ విజయాల బాటలో నిలబెట్టనున్నాయని మేకర్స్ అంటున్నారు. ఇక ఫస్ట్ లుక్ పోస్టర్ చూసిన ప్రతి ఒక్కరూ సినిమా విశేషాలపై మరింత ఆసక్తి చూపుతున్నారు. సముద్రం నేపథ్యంలో హారర్ అడ్వెంచర్ కథతో కొత్తదనాన్ని అందించనున్న ఈ చిత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మరి ఈ 'కింగ్‌స్టన్' సినిమా ఎంత కొత్త అనుభవం ఇస్తుందో చూడాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందే.






# బుట్ట బొమ్మ ఈ సారి పక్కా ప్లానింగ్ తో..!

ఒకప్పుడు గ్లామర్ కే ప్రాధాన్యత ఇస్తూ సినిమాలు చేసిన అమ్మడు ఇప్పుడు నటనా ప్రాధాన్యత ఉన్న పాత్రలను కూడా చేయాలని భావిస్తుంది. బుట్ట బొమ్మ పూజా హెగ్దేని టాలీవుడ్ దూరం పెట్టినా కూడా మొన్నటిదాకా ఒకటి రెండు అవకాశాలతో సరిపెట్టుకున్న అమ్మడు ఇప్పుడు ఏకంగా ఐదారు సినిమాలతో బిజీ బిజీగా మారింది. బాలీవుడ్ లో షాహిద్ కపూర్ తో దేవా సినిమా చేస్తున్న అమ్మడు ఆ సినిమా తర్వాత రెండు ఆఫర్లను పట్టేసింది. ఇక కోలీవుడ్ లో దళపతి విజయ్ సినిమాతో పాటుగా సూర్య రెట్రోలో కూడా నటిస్తుంది. ఈ సినిమాలతో అక్కడ కూడా మళ్లీ తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది అమ్మడు. పూజా హెగ్దే ఈసారి పక్కా ప్లానింగ్ తో సినిమాలు చేస్తుందని అనిపిస్తుంది. ఒకప్పుడు గ్లామర్ కే ప్రాధాన్యత ఇస్తూ సినిమాలు చేసిన అమ్మడు ఇప్పుడు నటనా ప్రాధాన్యత ఉన్న పాత్రలను కూడా చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో బుట్ట బొమ్మ పూజా హెగ్దే తన సినిమాల అవకాశాల గురించి రీసెంట్ గా మాట్లాడింది. తన కెరీర్ సంతృప్తికరంగా ఉందని అంటున్న అమ్మడు. పాత్రల ఎంపిక కాదు అందులో జీవించడం ముఖ్యమని అంటుంది. అంతేకాదు ప్రొఫెషనల్ గా ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటూ ఉన్నా అంటుంది పూజా. సినిమాలో పూజా హెగ్దే ఉంది అంటే గ్లామర్ షో తప్పనిసరి అని ఫిక్స్ అయ్యారు ఆడియన్స్. అలాంటిది అమ్మడు పాత్ర ప్రాధాన్యత ఉంటేనే గ్లామర్ షో చేస్తానని అంటుంది. అది కొంతమేరకు మంచిదే అయినా అమ్మడి థై షోకి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు కాబట్టి వాళ్లని నిరాశ పరచకుండా ఉంటే బెటర్ అని చెప్పొచ్చు. తెలుగులో ఒకటి రెండు సినిమాల డిస్కషన్స్ జరుగుతున్నాయని తెలుస్తున్నా వాటిలో ఏది ఫైనల్ అవ్వలేదు. తెలుగులో మొన్నటిదాకా స్టార్ సినిమా అయితే ఆమె ఫస్ట్ ఆప్షన్ అనిపించగా ఇప్పుడు అమ్మడు తిరిగి మళ్లీ అలాంటి ఛాన్స్ లు పొందేందుకు చాలా కష్టపడుతుంది. మరి పూజా బేబీ పెడుతున్న ఈ ఎఫర్ట్స్ అమ్మడికి ఏమేరకు ఫలితాన్ని అందిస్తాయన్నది చూడాలి. పూజా హెగ్దే గ్లామర్ కాకుండా యాక్టింగ్ మీద ఎక్కువ ఫోకస్ చేస్తే మాత్రం ఫ్యాన్స్ హర్ట్ అయ్యే ఛాన్స్ ఉంది. బాలీవుడ్ సినిమాలేమో కానీ తమిళ్ లో పూజా చేస్తున్న రెండు సినిమాలు భారీ అంచనాలతో వస్తున్నాయి కాబట్టి వాటితో పూజా అక్కడ తిరుగులేని క్రేజ్ తెచ్చుకుంటుందని చెప్పొచ్చు.

# పార్వతిదేవిగా చందమామ

అందుకే ఆమె మెల్లగా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకునే ఉద్దేశ్యంతో సినిమాలు చేస్తూ వస్తుంది. చందమామ బ్యూటీ కాజల్ అగర్వాల్ ఈ మధ్య కాలంలో సినిమాల్లో కాస్త వెనుక పడింది అంటూ ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రెండు దశాబ్దాల పాటు టాలీవుడ్‌లో ఓ రేంజ్‌లో సినిమాలు చేసి సీనియర్, జూనియర్, స్టార్, సూపర్ స్టార్, కొత్త హీరోలు ఇలా అందరితోనూ సినిమాలు చేసిన కాజల్ అగర్వాల్ ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టింది. పెళ్లి అయ్యి తల్లి అయిన తర్వాత కాజల్ అగర్వాల్ మునుపటి మాదిరిగా సినిమాలు చేయాలని భావించినా సాధ్యం కావడం లేదు. ఆమెకు కోరుకున్న ఆఫర్లు దక్కడం లేదు. అందుకే ఆమె మెల్లగా వచ్చిన ఆఫర్లను సద్వినియోగం చేసుకునే ఉద్దేశ్యంతో సినిమాలు చేస్తూ వస్తుంది. గెస్ట్ అప్పియరెన్స్, ముఖ్య పాత్రలకు కాజల్ అగర్వాల్ గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. అందులో భాగంగానే మంచు విష్ణు హీరోగా రూపొందుతున్న కన్నప్ప సినిమాలో కీలకమైన పార్వతీదేవి పాత్రలో నటించింది. శివుని భక్తుడి సినిమా అయిన కన్నప్పలో పార్వతి దేవికి ఏ స్థాయి పాత్ర ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కనుక ఆమె కనిపించేది కొద్ది సమయం అయినా కథలో కీలకం అయ్యి ఉంటుంది. అంతే కాకుండా ఆమె కనిపించే సీన్స్ సినిమాకు అత్యంత కీలకంగా ఉంటాయనే అభిప్రాయం ను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. కాజల్ అగర్వాల్ కన్నప్ప సినిమాలో నటిస్తున్నట్లుగా మేము గతంలోనే చెప్పుకొచ్చాము. కన్నప్ప కోసం కాజల్ అగర్వాల్ చాలా రోజుల క్రితమే షూటింగ్‌ను ముగించింది. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మెల్ల మెల్లగా చిత్ర యూనిట్ సభ్యులు సినిమాలో నటించిన వారిని పరిచయం చేస్తూ వస్తున్నారు. అందులో భాగంగానే కొన్ని రోజుల క్రితం మోహన్‌లాల్ లుక్‌ను రివీల్ చేసిన మేకర్స్ ఇప్పుడు చందమామ బ్యూటీ కాజల్ అగర్వాల్ లుక్‌ను రివీల్ చేయడం జరిగింది. ఈ మధ్య కాలంలో కాజల్ అగర్వాల్ లేబా ఓరియంటెడ్ సినిమాలు చేస్తూ వస్తున్న విషయం తెల్సిందే. ఇలాంటి సమయంలో కన్నప్ప వంటి సినిమాలో ముఖ్య పాత్రలో కాజల్ నటించడం ద్వారా కచ్చితంగా ఆమె కెరీర్‌కి కీలకం అనడంలో సందేహం లేదు. పార్వతి దేవి గా గతంలో నటించిన వారు ఎంతో మంది మంచి పేరు సొంతం చేసుకున్నారు. ముఖ్యంగా సీరియల్స్‌లో పార్వతి దేవి పాత్రలో నటించిన వారు హీరోయిన్గా నిలిచారు. అందుకే కాజల్ అగర్వాల్ ను హీరోయిన్‌గా చూడటం ద్వారా ముందు ముందు ఆమెను మరిన్ని మంచి పెద్ద సినిమాల్లో చూసే అవకాశం వస్తుంది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కన్నప్ప ఈ ఏడాది ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ప్రభాస్‌తో పాటు పలువురు స్టార్స్ ఈ సినిమాలో కనిపించబోతున్నారు. ముకేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను మంచు విష్ణు భారీ బడ్జెట్‌తో నిర్మించారు. మోహన్ బాబు ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించడంతో పాటు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు.




Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559